వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం 16, జులై, 2023 16 పేజీలు

## ఎస్సీ ఎస్టీ పెండింగ్ కేసులను పరిష్కరించాలి




16లో.. ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

# ఇక చికిత్స వివరాలు ఆన్‌లైన్‌లో




రోగి చికిత్స వివరాలు ఆధార్‌తో అనుసంధానం

'ఇ-శుశ్రుత్'లో వివరాలు నిక్షిప్తం

వైద్యుల మొబైల్‌లోనూ ప్రత్యేకంగా 'ఇ-శుశ్రుత్ యాప్'

**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్ :** ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చే వారి వివరాలను 'ఆధార్'తో అనుసంధానం చేయడంతో పాటు వారి వేలిముద్ర (బయోమెట్రిక్) నమోదు చేస్తున్నారు. దీంతో రోగి ఆరోగ్య పరిస్థితులపై ఆన్‌లైన్‌లో హెల్త్ మేనేజ్‌మెంట్ ఇన్‌ఫర్మేషన్ సిస్టమ్‌కు సంబంధించిన 'ఇ-శుశ్రుత్' లో వివరాలు నిక్షిప్తం అవుతున్నాయి. సదరు వ్యక్తి చికిత్స కోసం ఆసుపత్రికి వెళ్తే 'ఆధార్' నంబర్‌తో గతంలో అతను పొందిన చికిత్స వివరాలు తెలుసుకోవచ్చు. దీంతో వారికి వైద్య సేవలందించడం వైద్యులకు సులభతరం అవుతోంది. ఇప్పటివరకు కేవలం ప్రైవేటు కార్పోరేట్ ఆసుపత్రులకే

వివరాలు 2లో..

## కాంగ్రెస్‌పార్టీకి రాజకీయ సమాధి తప్పదు



16లో..

**మూడుగంటల రేవంతా మూడుపంటల కేసీఆర్ కావాలా..**
**ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**

**స్టేషన్‌ఘన్‌పూర్, ప్రభాతవార్త :** కాంగ్రెస్ హయాంలో కొనుగోలు కేంద్రాలు లేవు, కల్లాలు లేవని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య విమర్శించారు. శనివారం డివిజన్‌కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కరెంటుకోతలతో రైతులు అరిగోస పడ్డారని అన్నారు. కరెంటు రెండుషిఫ్టులు ఇస్తే రాత్రిపూట రైతులు పొలాల వద్దకు వెళ్లి పాములు, పురుగులు కుట్టడం వల్ల ప్రాణాలు కోల్పోయిన పరిస్థితి ఉండేదని పేర్కొన్నారు.

## సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాలి



16లో..

**భూపాలపల్లి, ప్రభాతవార్త**

సీజనల్ వ్యాధుల నివారణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నివారణపై శనివారం కలెక్టర్ చాంబర్‌లో సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

## పగలు లీగల్ రాత్రులు ఇల్లీగల్



16లో..

మంగపేట మండలంలో ఇసుక ర్యాంపుల పరిస్థితి

అక్రమాలకు అడ్డాలుగా ఇసుక ర్యాంపులు

పర్మీషన్ ఒక చోట త్రవ్వకాలు మరో చోట

చూడటానికి వెళ్ళితే దాడులు చేస్తున్నారు

ఇసుకా సూరులకే అధికారులు వారికే వత్తాసు

గోదావరిని తోడేస్తున్న ఇసుక మాఫియా

**మంగపేట జూలై14, ప్రభాతవార్త**

మంగపేట మండలంలోని ఇసుక ర్యాంపుల నిర్వాహకుల ఆగడాలకు హద్దు అదుపు లేకుండా పోతుంది. గోదావరి తమదే అన్నట్లుగా ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారు. అన్ని ఇసుక ర్యాంపుల్లో అదే పరిస్థితి ఇక్కడ పగలు లీగల్ రాత్రి వేళల్లో ఇల్లీగల్ దందా నిర్వహిస్తున్నారు. పర్మీషన్ ఒక చోట ఇసుకను తీసేది మరో చోట సంబంధిత అధికారులు మామూళ్ళు తీసుకుని అక్కడ ఏమి జరిగినా తమకు సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తున్నారు.

# ఆర్ఎంపిపి, ఎంపిపిలకు ఫారామెడికల్ ట్రైనింగ్ ప్రభుత్వం నిర్వహించడాన్ని ఖండిస్తున్నాం

### నకిలీ వైద్యుల మాఫియా వ్యవస్థను ప్రభుత్వమే నియంత్రించాలి
### ఓట్ల రాజకీయం కోసం ప్రజారోగ్యాన్ని బలి చెయ్యొద్దు
### అర్హులైన వారిచే ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలి
### అందరి లక్ష్యం ప్రజారోగ్యమే
### ఐఎంఏ వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ రాకేష్ వద్దిరాజు

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

తెలంగాణ రాష్ట్ర ఐఎంఏ ఎగ్జిక్యూటీవ్ కమిటీ ఆదేశాల మేరకు అన్ని స్థానిక శాఖ ప్రతినిధులచే వరంగల్ ఐఎంఏ హాల్‌లో వరంగల్ జిల్ల ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ రాకేష్ వద్దిరాజు విలేకరుల సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ డా.రాకేష్ మొట్టమొదటిగా క్వాక్స్ ఆర్ఎంపి, పీఎంపీల కోసం కమ్యూనిటీ పారామెడిక్ ట్రైనింగ్ ప్రోగ్రాం ప్రభుత్వం నిర్వహించకూడదని రాష్ట్ర వ్యాప్తంగా అలాగే నగరాల నుండి గ్రామాల వరకు ఉన్న ఆర్ఎంపి పిఎంపి అక్రమ యూనిట్లన్నింటిని మూసివేయాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్రం శాఖ డిమాండ్ చేస్తున్నామని మెడికల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్రం శాఖా డిమాండ్ చేస్తున్నామని వారి కోసం కమ్యూనిటీ పారామెడిక్ ట్రైనింగ్ ప్రోగ్రాం ప్రభుత్వం నిర్వహించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆర్ఎంపి, పీఎంపీలకు శిక్షణ ఇవ్వాలనే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని ఐఎంఏ మొదటి నుండి తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. తెలంగాణ ఫారామెడికల్ బోర్డు ద్వారా ఆర్ఎంపిలు, పీఎంపీలకు శిక్షణ అందించే లక్ష్యంతో ప్రభుత్వం 2015లో తీసుకొచ్చిన జీవో-428ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హత గల చదువు లేకుండా ఏ మాత్రం ఆధునిక వైద్యంపైగా ఆవగాహన లేని వారికి ప్రజారోగ్యంలో శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వం అనుమతించడం ద్వారా ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని అంతేకాకుండా ఆధునిక వైద్యం నేర్చుకుని సంవత్సరాలు గడిచినా వైద్యులకు ఇది ఆమోదయోగ్యం కాదని ఈ ప్రభుత్వ నిర్ణయం అనైనికమైనదని గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సంరక్షణ సిబ్బంది కొరతను అదిమించడానికి దొడ్డి దారిన ప్రయత్నిస్తోందని నగరాలలో నూతనంగా ప్రారంభించబడిన బస్తీ దావఖాన, గ్రామాలలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో సంవత్సరాల పాటు ఎంబిబిఎస్ పీజీ ఇలా అనేక వైద్య చదువులు చదివి ప్రాక్టీస్‌లు చేసి అర్హులైన మరింత మంది వైద్యులను నియమించాలని రాష్ట్రంలో సురక్షితమైన అత్యంత ఉత్పాదక ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను నిర్ధారించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ముఖ్యంగా ప్రభుత్వం క్వాక్స్‌లను ప్రోత్సహించవద్దని ట్రైనింగ్ క్వాకుల ఉంటే పేషెంట్లు వారి వద్దకు వెళ్తారని ఏదైనా జరగరాని సంఘటనలు జరిగినప్పుడు వారు కేసులను అర్హత కలిగిన అల్లోపతి వైద్యులపై నెట్టివేస్తారని, ఆర్ఎంపీ, పీఎంపీలు తమ నియంత్రణ రేఖను ఉల్లంఘించిన సందర్భాలు ప్రథమ చికిత్సకు మాత్రమే పరిమితమయ్యే వారి నిర్దేశిత విదులను దాటి వెళ్లిన సందర్భాలను మేము ఇప్పటికీ చూస్తున్నాము. పలు సందర్భాల్లో పిఎంపీలు, ఆర్ఎంపీలు మందులు రాయడం మనం చాలా సందర్భాలలో చూశామని నిబంధనలను ఉల్లంఘించి ఎటువంటి అర్హత ప్రాక్టీస్ లేని వారు శస్త్ర చికిత్సలు కూడా నిర్వహిస్తున్నారని ఇది ప్రజారోగ్యానికి అంత క్షేమం కాదని ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టు వేయబడుతుందని తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ప్రభుత్వం కొత్త వైద్య కళాశాలలను ప్రారంభిస్తుందని, ప్రతి సంవత్సరం వేలాది మంది అర్హత కలిగిన వైద్యులు అందుబాటులోకి వస్తున్నారని ప్రభుత్వం మాత్రం ఎందుకు అర్హత లేని అభ్యాసకులు శిక్షణ ఇచ్చి గ్రామీణ ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెడుతుందో ఒక్కసారి ఆలోచించాలని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వైద్యం ఆరోగ్యశాఖ మంత్రి తక్షణమే స్పందించి ఆర్ఎంపీ, పీఎంపీ మాఫియాను ఎటువంటి అర్హత లేని నకిలీ వైద్యులను నియంత్రిచాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో వరంగల్ జిల్లా ఐఎంఏ శాఖ జనరల్ సెక్రటరీ డా.సనత్‌కుమార్, ట్రేజరర్ డా.అజిత్, మహమ్మద్, సెంట్రల్ వర్కింగ్ కమిటీ మెంబర్ ఐఎంఏ డా. బందెల మోహన్‌రావు, డా.సంధ్యారాణి, డా.ఆనందబ్రోకే, డా. అశోక్‌రెడ్డి, జిల్లా శాఖ ఐఎంఏ ప్రతినిధులు, వైద్య నిపుణులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రశ్నోత్తరాలు, తడబాటు సమాధానాలతో సాగిన మండల సర్వసభ్య సమావేశం

గోవిందరావుపేట ప్రభాతవార్త:

పలువురు ప్రజాప్రతినిధుల ప్రశ్నోత్తరాలు, పలు శాఖల అధికారుల తడబాటు సమాధానాలతో మండల సర్వసభ్య సమావేశం శనివారం సజావుగా ముగిసింది. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల పరిషత్ అధ్యక్షుడు సూడి శ్రీనివాస్‌రెడ్డి అధ్యకతన కొనసాగింది. ముందుగా మండల వ్యవసాయ అధికారి కె.జితేందర్‌రెడ్డి వ్యవసాయ శాఖపై సమీక నిర్వహిస్తున్న క్రమంలో ఎంపీటీసీ ఆలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. రైతుల ధాన్యం తూర్పార పోసి వ్యవసాయ అధికారులు ఒకే అని టోకెన్ ఇచ్చిన తర్వాత కాంటావేసి లోడ్ చేసి మిల్లుకు పంపితే ఒక్కొక్క క్వింటాకు 20 కిలోల వరకు ఎందు తరుకుతీస్తున్నారని, దిగుమతి ఆలస్యం అయితే లారీల వెయిటింగ్ చార్జి రైతులు చెల్లించాల్సిన దుస్థితి ఎంటని ప్రశ్నించారు. మిల్లర్ల మీరిన తరుగు విధానంపై చర్యలు చేపట్టాలని కోరారు. మండల విద్యాధికారి గొంది దివాకర్ విద్యాశాఖపై సమీక్షిస్తున్న క్రమంలో పలువురు ఉపాధ్యాయుల డిప్యూటేషన్ మండల పరిధలో ఉండాలి తప్ప జిల్లా కేంద్రంలో ఉండకూడదని జయదేవ్ అనే ఉపాధ్యాయుని వెంటనే రాఘవపట్నం పాఠశాలలో విధుల్లో చేర్చే విధంగా చర్యలు చేపట్టాలని ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. వైద్య ఆరోగ్య శాఖపై డాక్టర్ సుకుమార్, డాక్టర్ మధు, వివరణ ఇస్తున్న క్రమంలో విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం నట్టల టాబ్లెట్స్, ఆల్బెండజోల్ ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని, సహకరించడం లేదని అన్నారు. సంబంధిత విద్యాశాఖ అధికారి దీనిపై చర్యలు చేపట్టాలని కోరారు. పశు వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ సమీక్ష కొనసాగుతున్న నేపథ్యంలో మండల వ్యాప్తంగా కుక్కల బెడద విపరీతమయిందని, ఒక రకమైన జబ్బుతో చర్మవ్యాధి సోకి పదుల సంఖ్యలో రోడ్లపై కనిపిస్తున్నాయని, పిల్లలపై దాడులు జరుగుతున్నాయని ఎంపీటీసీ చాపల ఉమాదేవి దృష్టికి తీసుకువచ్చారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిఏసిన కూలీలకు డబ్బులు రాక ఇబ్బందులు పడుతున్నారని, ఎంపీటీసీ చేపల ఉమాదేవి అడుగగా అధార్ ఆధారిత బ్యాంకు ఖాతాల్లో డబ్బులు పడుతున్నాయని, ఒక్కొక్కరికి ఒకటికంటే ఎక్కువ బ్యాంక్ ఖాతాలు ఉండడం వల్ల ఇబ్బందులు తలేత్తుతున్నాయని, ఆ శాఖ తరుపన ఏపీఓ ప్రసూన సమాధానమిచ్చారు. ఈదశలో ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. డబ్బులు అందరికీ పడుతున్నాయి కానీ వేరు వేరు ఎకౌంట్‌లో పడటం వల్ల కొంత కన్ఫ్యూజన్ నెలకొందని వివరణ ఇచ్చారు. నీటి పారుదల శాఖ తరపున ఏఈ హర్షద్ సమీక్ష కొనసాగిస్తుండగా ఎంపీటీసీలు ఏడుకొండలు అలూరి శ్రీనివాసరావు, సర్పంచి భూక్యా మోహన్‌లు మాట్లాడుతూ.. వెయ్యి ఎకరాలకు సరిపడా సాగునీరు వృదా చేసిన పరిస్థితులు ఉన్నాయని, చేపల కోసం నీటిని వృధా చేయడం బాధాకరమని, ఇప్పుడున్న వర్షాభావ పరిస్థితుల్లో నారుమడులకు నిలువ నీరు ఉపయోగపడేదని అన్నారు. ఇన్ని సంవత్సరాల కాలంలో నీటి వృదా ఎప్పుడూ చూడలేదని అన్నారు. చివరగా ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. అధికారులు జవాబుదారీగా వ్యవహరించాలని, సమావేశం అర్థవంతంగా సాగిందని, హాజరుకాని పలువురు అధికారులపై చర్యలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు వెలిశాల స్వరూప, ధారావత్ పూర్ణ, గుండెబోయిన నాగలక్ష్మి, లావుడియా రామచందర్, సర్పంచులు రేగురి రవీందర్‌రెడ్డి, లావుడియా లక్ష్మి, మంగా ఎలేంద్ర, భూక్య సూక్య, భూక్య మోహన్, సనప సమ్మయ్య, డాక్టర్ మధు, డాక్టర్ రాజశేఖర్, సిడిపిఓ మల్లీశ్వరి, ఇరిగేసన్ ఏఈ హర్షద్, ఎంపీఓ సాజిదా బేగం, హర్టికల్చర్ అధికారి కళ్యాణి, ఐటిడిఏ ఏఈ జ్యోతి పాల్గొన్నారు.





# ఇక ఆన్‌లైన్‌లో చికిత్స వివరాలు

మొదటి పేజీ తరువాయి

పరిమితమైన ఈవిధానాన్ని ఇపుడు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ అమలు చేస్తున్నారు. చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చే వారి ఓపి చీటీలు ఇచ్చేటప్పుడు ఆధార్ నమోదు ప్రక్రియ కొంతకాలంగా నిర్వహిస్తున్నప్పటికీ తాజాగా బయోమెట్రిక్ విధానంతో వారి వివరాలను నమోదు చేయడాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో చేపడతారు. 'ఇ-శుశ్రుత్' వెబ్‌సైట్‌లో రాష్ట్రంలోని వివిధ ఆసుపత్రుల్లో రోజూ నమోదయ్యే వాటితో పాటు ఆనెలలో అప్పటివరకు నమోదైన ఓపి, ఐపి, అత్యవసర, ల్యాబ్ టెస్టుల వివరాలు తెలుసుకోవచ్చు. ఆసుపత్రిలో ప్రస్తుతం ఐపి, ఓపి వివరాలను మాత్రమే నమోదు చేస్తుండగా త్వరలోనే ల్యాబ్ వివరాలను సైతం బయోమెట్రిక్ విధానంతో నమోదు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## వైద్యులకూ యాప్...

చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చే వారి వివరాలను బయోమెట్రిక్ విధానంతో అనుసంధానం చేస్తుండగా వారికి చికిత్స చేసిన వైద్యులు సైతం తమ చికిత్స వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా వైద్యుల మొబైల్‌లో 'ఇ-శుశ్రుత్'యాప్‌ను ఇన్‌స్టాల్ ఛేసి ఎవరికివారుగా యూజర్ నేమ్, పాస్‌వర్డ్ ఇస్తారు. దీని ప్రకారంగా వారు చికిత్స చేసిన రిపోర్టును ఫోటో తీసి యాప్‌లో అనుసంధానం చేయాల్సి ఉంటుంది. బయోమెట్రిక్ విధానంలో ఔట్ పేషెంటు, ఇన్ పేషెంట్ తదితర వివరాలను సైతం 'ఇ-శుశ్రుత్' వెబ్‌సైట్‌లోనే నమోదు చేస్తుండటంతో వైద్యుల చికిత్స వివరాలు తెలిపే షీట్‌ను యాప్‌లో అప్‌లోడ్ చేయగానే సంబంధిత రోగి వివరాలతో లింక్ అవుతుంది.

# నాణ్యత కలిగిన సమాచారం సులభంగా ఉండాలి

### బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ బాషా
### క్యూసీ కార్యాలయం నర్సరీలు భవన నిర్మాణం అనుమతులు
### క్షేత్రస్థాయి పరిశీలన పర్యటనలు

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

బల్దియా నాణ్యతా ప్రమాణాలు సంబంధిత సమాచారం సులభంగా అర్ధమయ్యే రీతిలో ఉండాలని బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా అధికారులకు సూచించారు. క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా శనివారం నగరంలోని బాలసముద్రంలో గల క్యూసి కార్యాలయం, నర్సరీలను, కమీషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా క్వాలిటీ కంట్రోల్ కార్యాలయంలో పర్యటించి నాణ్యత నిర్వాహణ తీరును అధికారులను అడిగి తెలుసుకొని అట్టి విధానాన్ని కమీషనర్ పరిశీలించారు. పరీక్షలకు సంబంధించిన పరికరాలు అవసరం ఉంటే తెలియజేయాలని, నాణ్యత సంబందిత రిపోర్టు సులభంగా అర్ధం అయ్యే విధఃగా తయారు చేయాలని అన్నారు. బాలసుమద్రంలో బయోమిథనైజేషన్ ప్లాంటును పరిశీలించిన కమీషనర్ ఇట్టి పార్కును హబ్‌లా తీర్చిదిద్దాలని ఇందుకోసం విండ్రో కంపోస్ట్, వర్మి కంపోస్టు, డిఆర్‌సిసి కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహించాలని వాడి పడేసిన కొబ్బరి బోండాల నుండి పీచు తయారు చేసే కోకాపేట ప్లాంట్‌ను పునరుద్ధరించాలని అంతేకాకుండా ఈ పార్కులో పిల్లలు వివిధ విషయాలను అధ్యాయం చేసి నేర్చుకునేలా వస్తువులు అందుబాటులో ఉండాలని అధికారులను కమీషనర్ ఆదేశించారు. బల్దియా పరిధిలోని వివిధ భవన నిర్మాణాల కోసం స్వీకరించిన దరఖాస్తులలోని వాస్తవాలను తెలుసుకోవడానికి క్షేత్రస్థాయిలో నగరంలోని ములుగు రోడ్డు ప్రాంతంలో గల ఐశ్వర్య గార్డెన్స్ కేయూసి మొదటి గేటు ప్రాంతంలోని అపార్ట్మెంట్ హసన్‌పర్తి ప్రాంతంలోని ప్రొఫేసర్ కాలనీలోని అపార్ట్మెంట్ గోకుల్‌నగర్ కేఎల్ఎన్‌రెడ్డి కాలనీ ప్రాంతాల్లో కొలతలు వేసి వాస్తవ సమాచారాన్ని దృవీకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్‌వో డా.రాజేష్, సిహెచ్‌వో శ్రీనివాసరావు, డిసిపి ప్రకాష్‌రెడ్డి, ఏఈ కార్తిక్‌రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్, తదితరులు పాల్గొన్నారు.





# ఆగి ఉన్న ఇసుకలారీని ఢీకొన్న బొలేరోకారు

## - అక్కడికక్కడే ఇద్దరి దుర్మరణం

రఘునాథపల్లి, జూలై 15 (ప్రభాతవార్త) : ఆగి ఉన్న లారీని వెనుకభాగంలో బొలేరో కారు అతివేగంగా వచ్చి ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులు అక్కడికక్కడే దుర్మరణం చెందిన సంఘటన జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలోని కోమల్ల టోల్‌గేట్ సమీపంలో వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారిపై శనివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. వరంగల్ పోచంమైదాన్‌లోని గాంధీనగర్‌కు చెందిన వద్లకొండ రాకేష్ (28), వద్దేపల్లి సందీప్(34) బొలేరో కారులో జనగామ నుంచి వరంగల్‌కు వెళ్లుతున్న క్రమంలో రఘునాథపల్లి మండలం కోమల్ల టోల్‌గేటు సమీపంలో ఆగి ఉన్న లారీ వెనుకభాగాన్ని అతివేగంగా ఢీకొనడంతో కారు లారీ కిందకు దూసుకెళ్లింది. దీంతో కారు నుజ్జునుజ్జయి అందులో ఉన్న ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ప్రమాదం జరిగిన సమాచారం తెలుసుకున్న జనగామ రూరల్ సీఐ ఆర్.సంతోష్, ఎస్ఐ రఘుపతి వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని లారీ వెనుక భాగంలో ఇరుక్కున్న బొలేరో కారును బయటకు తీసి మృతదేహాలను జనగామ జిల్లా ఆస్పత్రి మార్చురీకి తరలించడంతోపాటు జాతీయ



రహదారిపై ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.




## అవార్డు కౌన్సిలర్‌ల పరిధిలో నల్లాలు బంద్!

### - మూడు రోజులుగా నీరు బంద్



పరకాల, జూలై 15, (ప్రభాతవార్త) పరకాల పట్టణ పురపాలక సంఘం పరిధిలోని పలు వార్డుల్లో మూడు రోజులుగా నల్లాల ద్వారా నీటి సరఫరా నిలిచిపోయింది. వేరే ప్రాంతాల్లో నల్లా నీరు సరఫరా జరుగుతున్నా తమ వార్డు పరిధిలో నల్లా నీరు ఎందుకు సరఫరా చేయడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అవార్డు పరిధిలోని నల్లాల ద్వారా విడుదల చేసే నీరు వర్షం ద్వారా కారినట్లు వస్తుందని ఈ విషయాన్ని ప్లంబర్‌కు చెబితే మిషన్ భగీరథ వారికి తెలియజేయాలని సమాధానం చెబుతున్నారని ఆ ప్రాంతవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో పురపాలక సంఘానికి బాధ్యత లేదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

## దళిత కాలనీలపై విద్యుత్ విజిలెన్స్ అధికారుల దాడులు ఆపాలి

నర్సంపేట, జూలై 15, (ప్రభాతవార్త) దళిత కాలనీలపై విద్యుత్ విజిలెన్స్ అధికారుల దాడులు ఆపాలని భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నల్లబెల్లి సుదర్శన్ అన్నారు. నర్సంపేట నియోజకవర్గంలోని పలు గ్రామాలు, నర్సంపేట పట్టణంలోని వివిధ దళిత కాలనీలలో విద్యుత్ అధికారులు దాడులు చేస్తూ, దళితుల ఇండ్లకు కరెంటు సరఫరా నిలిపివేస్తూ దళితులపై అక్రమ కేసులు బనాయిస్తూ నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద బిజెపి ఎస్సీ మోర్చా వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో దళిత కాలనీలపై విద్యుత్ అధికారులు దాడులు నిలిపివేయాలన్నారు. ఎన్నికల సందర్భంగా కేసిఆర్ దళితులకు ముఖ్యమంత్రి పదవి, దళితులకు మూడెకరాల భూమి డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు వంటి మోసపూరిత వాగ్దానాలతో ఆశ చూపి అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి మళ్లీ దళిత బంధు పేరుతో మరో మోసానికి తెరతీసి దళిత జాతిని అన్ని విధాల మోసం చేస్తూ విద్యుత్ అధికారులతోటి దళిత కాలనీలపై దాడులు చేపిస్తూ దళిత కాలనీలను అంధకారంలోకి నెట్టివేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపెల్లి నర్సింహరాములు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, నెక్కొండ మాజీ ఎంపిపి గటిక అజయ్‌కుమార్, ఎస్సీ మోర్చా



జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి వీరప్రకాష్, నర్సంపేట పట్టణ అధ్యక్షులు బాల్నె జగన్, నర్సంపేట మాజీ సర్పంచ్ దిలువేరు రజిని భారతి, బిజేవైఎం నియోజకవర్గ కన్వీనర్ జూలూరి మనీష్, చింతం విజయరాణి, ప్రధాన కార్యదర్శులు రాజు, దామోదర్‌రెడ్డి, పంజాల రాము, పృథ్వీరాజ్, గూడూరు సందీప్, తనుగుల అంబేద్కర్, బత్తిని సునీల్, వినయ్, ఠాకూర్, విజయ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## పౌరసేవలపై ఒక్కరోజు శిక్షణ



పర్వతగిరి, జూలై 15, (ప్రభాతవార్త) పర్వతగిరి మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో పర్వతగిరి, సంగెం మండలాల పంచాయతీ కార్యదర్శులకు పౌర సేవలపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరిగింది. పౌర సేవలు అత్యంత సులభంగా ప్రజలకు అందుబాటులో తేవడానికి వారికి మెలకువలు చెప్పడం జరిగింది. గ్రామ పంచాయతీలలో బర్త్ అండ్ డెత్ సర్టిఫికేట్స్, ట్రేడ్ లైసెన్సులు, బిల్డింగ్ పర్మిషన్స్, మ్యూటేషన్స్ ఆన్లైన్ చేయు విధానంపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎల్పీవో ప్రభాకర్, ఎంపిడివో సంతోష్‌కుమార్, ఎంపివో పాక శ్రీనివాస్, సంగెం ఎంపివో కొమురయ్య, డీపీఎం దివ్య, పర్వతగిరి సంగెం మండలాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## బైక్‌ర్యాలీ నిర్వహించిన పంచాయతీ కార్మికులు

వెంకటాపురం(నూగూరు), జూలై15, (ప్రభాతవార్త): పంచాయతీ కార్మికుల సమ్మెపై ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యల వారి డిమాండ్‌లను నెరవెర్చాలని కోరుతూ సిఐటియూ అద్వర్యంలో మండల కేంద్రంలో ప్రధానవీదుల్లో శనివారంనాడు బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు సమ్మె చేపట్టి పదిరోజులు గడుస్తున్న ప్రభుత్వంకి చీమకుట్టినట్లు కూడా లేదని న్యాయమైన డిమాండ్‌లను కార్మికులు కోరుతున్న వాటిని నెరవెర్చడంకోసం ప్రభుత్వం ఆదిశగా పనిచేయట్లేదని మండిపడ్డారు ఇదే తీరు కొనసాగిస్తే సమ్మెను మరింత ఉధృతం చేస్తాం అన్నారు. అంతక ముందు దీక్షశిబిరంలో దీక్ష చేస్తున్న కార్మికులకు వీఆర్ఏ సంఘం అధ్యక్షుడు కంటెం బలరాం మద్దతు తెలిపి వారికి సంఘీబావం తెలిపారు. ఈకార్యక్రమంలో సిఐటియూ నాయకులు కట్ల నర్సింహచారి, పంచాయతీ కార్మికులు రంజిత్, సుందర్‌రావు, శ్రీనివాస్, కిరణ్, విజయ్, ప్రవీణ్, మధుబాబు, అనూష తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల సమస్యలను పరిష్కరించాలి




నర్సంపేట, జూలై 15, (ప్రభాతవార్త) ప్రభుత్వ పాఠశాల సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పైసా గణేష్ అన్నారు. శనివారం నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలను భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు కొయ్యాల మోహన్ అధ్యక్షతన సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యా రంగ సమస్యలు పరిష్కారం చూపడంలో ప్రభుత్వం విఫలం అయిందని విమర్శించారు. రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని అన్నారు. కేసిఆర్ పాలనలో విద్యారంగ భ్రష్టు పట్టిపోతున్నదని తీవ్రంగా ఆక్షేపించారు. ప్రభుత్వ విద్యారంగాన్ని పాలకులు నిర్లక్ష్యం చేయడం వలన దళిత, గిరిజన బడుగు బలహీన వర్గాల విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుకిరణ్, సురేష్, ఆకాష్, మమత, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## మెను ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలి

నల్లబెల్లి, జూలై 15, (ప్రభాతవార్త) ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని అసిస్టెంట్ బీసీ డెవలప్మెంట్ అధికారి ఎం. సురేందర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బీసీ వసతి గృహాన్ని శనివారం ఆయన ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ముందుగా వంట గదిలోని ఆహార పదార్థాలను పరిశీలించి విద్యార్థులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా చూడాలని అదేవిధంగా వసతి గృహాల చుట్టు పరిశుభ్రత పాటించి విద్యార్థులను ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉదయం సాయంత్రం క్రీడలతో పాటు చదివే విధంగా సిబ్బంది చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో వార్డెన్ రవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐగా విజయ్‌కుమార్ బాధ్యతల స్వీకరణ



రాయపర్తి, జూలై 15, (ప్రభాతవార్త) రాయపర్తి మండల నూతన ఎస్ఐగా డి.విజయ్ కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలు పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐకి సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఎక్కడ పనిచేసిన ఎస్ఐ బండారి రాజు, కాజీపేటకు బదిలీపై వెళ్లారు.

## భూవిదంలో మహిళపై పోలీసు దౌర్జన్యం(జులుం) ఏంటి?

### - సస్పెండ్ చేయాలని మెపా డిమాండ్



చెన్నారావుపేట, జూలై 15, (ప్రభాతవార్త) చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన వరంగంటి కుమారస్వామి తన సొంత భూమిలో మట్టి పోసుకున్న ఘటనలో స్థానిక పోలీసులు దౌర్జన్యం వహిస్తూ శనివారం తెల్లవారు జామునే జెసిబితో కుమారస్వామి సొంత భూమిలో ఉన్న మట్టిని తీసివేస్తూ అనరాని మాటలు అన్నారని, వారు ఎంత ప్రాదేయ పడిన కూడా కుమారస్వామిని అతని భార్య సవితలపై చేయి చేసుకొని తల వెంట్రుకలు పట్టి లాగుతూ నానా బూతులు తిట్టడం చట్ట విరుద్ధం అని, అసలు భూ వివాదాల్లో పోలీసుల జులుం(దౌర్జన్యం) ఏంటి అని మేపా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫేషనల్స్ అసోసియేషన్ తెలంగాణ యూనియన్ నర్సంపేట డివిజన్ ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు పెండ్యాల కృష్ణముదిరాజ్, కేసరి సాంబరాజ్, ముదిరాజ్‌లు ఏసీపీ బాదితుడు కుమారస్వామితో కలిసి ఫిర్యాదు చేయగా, ఈ విషయంపై ఎసిపి మాట్లాడుతూ నెక్కొండ సిఐని బుధవారం నాడు కలిసి విషయం వివరించాలని అన్నారు. అనంతరం మెపా నాయకులు మాట్లాడుతూ సమస్య పరిష్కారం చేసి పోలీసులపై తగు చర్యలు తీసుకోవాలని, లేనిచో మెపా యూనియన్ ఆధ్వర్యంలో వరంగల్ సీపీని కలిసి సమస్యలు వివరిస్తాం అని అన్నారు.

## బీసీల రాజకీయ ప్లీనరికి భారీగా తరలివెళ్లిన బీసీలు

నర్సంపేట, జూలై 15, (ప్రభాతవార్త) హైదరాబాద్‌లో జరిగే బీసీల రాజకీయ ప్లీనరీకి బయలుదేరుతున్న వాహనాలను నర్సంపేట నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జి డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ బీసీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గం నర్సంపేట, దుగ్గొండి, నల్లబెల్లి, ఖానాపురం, చెన్నారావుపేట, నెక్కొండ, మండలాల నుండి 12 వాహనాల ద్వారా భారీగా తరలివెళ్లడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం భాస్కర్, శీరంశెట్టి రాజేందర్, ఒడపెల్లి రమేష్, మద్దెల కొమురయ్య, గూబ రాజు, సరేంద్ర, సంధ్య, ఆకం జ్యోతి, పాల్గొన్నారు.

నల్లబెల్లిలో... కాకతీయ విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యులు గుండాల మదన్‌కుమార్ ఆధ్వర్యంలో జిల్లా బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి నీలం సుధాకర్, గూబ రాజు, దామ సాంబయ్య గుండాల విజయ్, రావుల కేశవవర్మ, పిట్టల రమేష్, ఈర్ల నరేందర్, పోతునూరిసాయిచరణ్, తదితరులు పాల్గొన్నారు.

# గోరింటాకు వేడుకల్లో మహిళాలోకం అదరహో..

-గోరింటాకు వేడుకల్లో సందడిగా మహిళలు -సాంప్రదాయాలకు నిలువుటద్దం గోరింటాకు వేడుక -చేతులలో రంగుల హరివిల్లును తలపించిన మహిళా లోకం -సంస్కృతి, సాంప్రదాయాలకు నిలువుటద్దం కాటారం మహిళలు



**కాటారం, జూలై 15, ప్రభాతవార్త**

ప్రతి యేటా ఆషాఢ మాసం వచ్చిందంటే చాలు మహిళల గోరింటాకు సంబరాలను అంతా ఇంత కాదు. సంస్కృతి, సాంప్రదయాలు పరిఢవించేలా నాటి మహిళలు గోరింటాకును రోల్లు, రోకళ్ల వద్ద నురుకొని ఎంతో కలయికతో దాన్ని ంటి ఆవరణలో గల ఆరుగుల వద్ద కూర్చొని చిన్న, పెద్ద తేడాలేకుండా కబుర్లు చెప్పుకుంటూ పెట్టుకోవడం అనావాయితీ. కానీ నేటి పాశ్చత్య సంస్కృతిలో ఇలాంటి వేడుకలు జరుపుకోవడం తెలంగాణలో కూడా అరుదుగా మారిందనే చెప్పుకోవచ్చు. కాలక్రమేణా ఇలాంటి వేడుకలు అంతరిస్తున్న తరుణంలో కాటారం మండలకేంద్రంలోని మంథని రోడ్ వైపున గల మహిళా లోకం ఒక్కటై తాము నాటి సంస్కృతులను వీడనాడకుండా సుమారు 50మంది వరకు మహిళలు ఒక్క దగ్గర చేరుకొని గోరింటాకు వేడుకలను నిర్వహించుకోవడం పట్ల ఆనందం వెల్లివిరిచినట్లయ్యింది. ఆషాఢ మాసంలో గోరింటాకును మహిళలు పెట్టుకోవడం అనాధిగా వస్తున్న ఆచారం. ఒక సమిష్టిగా మహిళా మణులంతా ఇలాంటి వేడుకలు ఓచోటా చేర్పించేలా చేసి గోరింటాకు వేడుకలను ఇంతా అంగరంగ వైభవంగా జరుపుకోవడం ఆనందదాయకమని పలువురు చెప్పుకున్నారు. ఏది ఏమైనా ఇలాంటి ఆచార వ్యవహారాలు తిరిగి ప్రస్తుత జనరేషన్‌లో కూడా ఆచరించేలా చేసిన మహిళా మణులకు ఓసారి హ్యాట్సాప్ చెప్పుకోవాల్సందే మరీ..! ఈకార్యక్రమంలో మహిళా మణులు అయిత శకుంతల, హెచ్.మంజుల, గైని తేజశ్రీ, మంత్రి స్వరూప, తాటి మంజుల, రేపాల స్వేత, బి.మంజుల, స్వరూప, చల్ల రేణుక, తిప్పిరి స్వప్న, గౌతమి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

## సర్పంచ్‌గా తోట రాధమ్మ బాధ్యతల స్వీకరణ

**-సన్మానించిన పాలకవర్గ సభ్యులు, స్థానికులు**



**కాటారం, జూలై 15, ప్రభాతవార్త**

కాటారం సర్పంచ్ తోట రాధమ్మ తిరిగి శనివారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇటీవల అనారోగ్యరీత్యా విదేశీ పర్యటన ముగించుకొని తిరిగి వచ్చిన సందర్భంగా పంచాయతీ పాలకరవ్గం, సిబ్బంది వారిని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా సన్మానింపజేశారు. అలాగే మండల పంచాయతీ అధికారి ఆర్.ఉపేంద్రయ్యకు సర్పంచ్ పూలేబోకేను అందజేశారు. అనంతరం తీపి పంపకాలు చేసుకొని స్థానికులు సర్పంచ్ రాధమ్మకు పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎంపిటీసీ తోట జనార్ధన్, ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, వార్డు సభ్యుల ఫోరం అధ్యక్షుడు బుర్ర లక్ష్మయ్య గౌడ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి షగీర్ ఖాన్, పంచాయతీ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## జీపి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**-బిజేపి రాష్ట్ర నాయకులు సునీల్ రెడ్డి**



**మల్హర్‌రావు, జూలై 15, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన తాడిచర్ల మండల పరిషత్ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు శనివారం బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. సిఎం కేసిఆర్ తెలంగాణలో కాంట్రాక్టు వ్యవస్థ ఉండదని బూటకపు హామీలు ఇచ్చి చిన్నచిన్న ఉద్యోగులపై అధిక భారం మోపడమే కాకుండా కనీసం జీతాలు చెల్లించలేని పరిస్థితి నెలకొందని అన్నారు. జిఓ 51ని సవరించాలని, మరణించిన వర్కర్‌కు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా, అలాగే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పిఆర్సీ విధానాన్ని అమలు చేయాలని తదితర డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చకుంటే బిజేపి పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వంపై పెద్ద ఎత్తున పోరాటం తప్పదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో వారివెంట అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఓబిసీ మోర్చా అధ్యక్షులు గంగాధరి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు సునీల్ రెడ్డి పరామర్శ

**కాటారం, జూలై 15, ప్రభాతవార్త**

మండలంలోని ప్రతాపగిరి గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన పిట్టల రమేష్‌ని శనివారం బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పరామర్శించి, ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈయొక్క పరామర్శలో వారితో పాటు బిజేపి జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఉడుముల విజయ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బండం మల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు గంట అంకయ్య, పూసాల రాజేంద్రప్రసాద్, బొంతల రవీందర్, పాల్గొన్నారు.

## ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

**మల్హర్‌రావు, జూలై 15, ప్రభాతవార్త**

గ్రామ దేవతల చల్లని చూపుతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని బిజేపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి అకాంక్షించారు. శనివారం మండలంలోని చిన్నతేండ్లలో ఊరుకొలుపు(బొడ్రాయి ప్రతిష్ట) మహాలక్ష్మీ, పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుటపట్ల సునీల్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. బిజేపి అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఓబిసీ మోర్చా అధ్యక్షులు గంగాధరి సమ్మయ్య, లింగన్నపేట అశోక్, స్వామి, మహేష్, శ్రీను, నరేష్ పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుల పట్ల జూనియర్ డాక్టర్ల వైఖరి మారాలి..



**మల్హర్‌రావు, జూలై 15, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ వైద్యులకు పారా మెడికల్ శిక్షణ తరగతులను పున:ప్రారంభించి సర్టిఫికెట్స్ అందజేయాలని ప్రభుత్వ నిర్ణయాన్ని జూనియర్ డాక్టర్‌లు వ్యతిరేఖించడం సరికాదని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లుగా తెలంగాణ ఆర్‌ఎంపీ. పిఎంపి వేల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్, సహయ కార్యదర్శి ముడుతనపల్లి ప్రభాకర్ పేర్కొన్నారు. శనివారం మండలకేంద్రమైన తాడిచర్లలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. పల్లెల్లో నిరుపేద ప్రజలకు 24గంటలు అందుబాటులో ఉంటే సేవలందిస్తున్న గ్రామీణ వైద్యులను మొదటిసారిగా సవనఈర్గయ వైఎస్‌ఆర్ గుర్తించి పారా మెడికల్ శిక్షణ తరగతులు ప్రారంభించినట్లుగా తెలిపారు. దురదృష్టవవాత్తు వైఎస్‌ఆర్ ప్రమాదంలో మరణించడంతో శిక్షణ తరగతులు నిలిచిపోయాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం శిక్షణ తరగతులు పున:ప్రారంభజంచాలని గ్రామీణ వైద్యుల సంఘాలకు అతీతంగా పోరాటాలతో పాటు ప్రభుత్వానికి విజ్ఞప్తులు ఇచ్చిన ఫలితంగా శిక్షణ తరగతులు పున:ప్రారంభించాలని ఆరోగ్య మంత్రి హరీష్ రావు ప్రకటించిన వెంటనే జూనియర్ డాక్టర్‌లు వ్యతిరేఖించడం దుర్మార్గపు చర్య అని అన్నారు. ఇప్పటికైనా జూనియర్ డాక్టర్‌లు గ్రామీణ వైద్యులపై జూ.డా.లు కక్ష్య పూరిత చర్యను విరమించుకోవాలని హెచ్చరించారు. శిక్షణ తరగతులు పున:ప్రారంభిస్తామని ప్రభుత్వం ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో గ్రామీణ వైద్యులు బండి సుధాకర్, చొప్పరి రాజయ్య పాల్గొన్నారు.

# మల్హర్‌లో పశువుల మృతి షరా మాములే..!



**మల్హర్‌రావు, జూలై 15, ప్రభాతవార్త**

మండలంలో విద్యుత్ ఘాతాల వల్ల పాడి ఎద్దులు, గేదేల మృత్యువాత షరామాములే అన్న చందంగా తయారైంది. తక్కువ ఎత్తులో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు, వాటి చుట్టూ కంచె ఏర్పాటు చేయడం లాంటి రక్షణ చర్యలు లేకపోవడంతో ఇటీవల మల్లారం, చిన్నతూండ్ల, తాడిచర్ల తదితర గ్రామాల్లో ట్రాన్స్‌ఫార్మర్‌లకు తగిలి పలువురు రైతుల పశువులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటనలు చోటుచేసుకున్న విషయం విధితమే. ఇంత జరుగుతున్న విద్యుత్ అధికారులు మాత్రం బిల్లు వసూళ్లపై చూపుతున్న శ్రద్ధ ప్రమాదాల నివారణకు తీసుకోకపోవడం పట్ల మండల ప్రజలు విద్యుత్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా శనివారం మండలకేంద్రానికి చెందిన పార్వతి రాజమల్లుకు చెందిన 60వేల విలువ గల దుక్కిటెద్దు మేత మేస్తున్న క్రమంలో గద్దె అత్యంత తక్కువ ఎత్తులో నిర్మాణన, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె ఏర్పాటు చేయకపోవడంతో విద్యుత్ తీగలకు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో దుక్కిటెద్దు మృతి చెందడంతో రైతు కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపించారు. తమను ప్రభుత్వం, అధికారులు ఆదుకొని నష్టపిరహారం చెల్లించాలని వేడుకున్నారు.

## కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**-బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సునీల్ రెడ్డి**



**కాటారం, జూలై 15, ప్రభాతవార్త**

పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. పంచాయతీ కార్మికుల రాష్ట్ర జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు నిరవధిక సమ్మె శనివారంకు 10వ రోజుకు చేరుకుంది. ఈమేరకు కాటారం మండలకేంద్రంలో స్థానిక బిజేపి నాయకులతో కలిసి సునీల్ రెడ్డి పంచాయతీ కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం జిపి కార్మికుల సమస్యల పట్ల చిన్నచూపు చూడడం తగదని అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపధ్యంలో ఎక్కడ వేసిన చెత్త అక్కడే ఉందని, దీంతో ప్రజలు రోగాల భారిన పడే అవకాశం ఉందన్నారు. కావున జిపి కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించి వారిని సమ్మెనుండి విముక్తుల్ని చేయాలన్నారు. లేని పక్షంలో బిజేపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీలు చేపట్టి రాష్ట్ర ప్రభుత్వానికి కండ్లు తెరిపించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో వారితో పాటు బిజేపి జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి ఉడుముల విజయ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్దయర్శి బండం మల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు గంట అంకయ్య, పూసాల రాజేంద్రప్రసాద్, బొంతల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయపరమైన డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి



**చిట్యాల, జూలై 15, ప్రభాతవార్త**

గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయపరమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడానికి కృషి చేస్తుందని జడ్పీటీసీ గొర్రె సాగర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈమేరకు జిపి కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారంతో పదవ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా పారిశుద్ధ్య కార్మికలు జడ్పీటీసీ గొర్రె సాగర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. పొట్ట చేత పట్టుకొని తమ న్యాయపరమైన సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని పది రోజుల పాటు నిరవధిక సమ్మె చేపట్టినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం సూచనీయమని సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మేదరి రాజేందర్, జిల్లెల్ల కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, గ్రామ పంచాయతీ సిబ్బంది అందరినీ పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని జిఓ నంబర్ 51ని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ భీమా వర్తింపజేయాలని, రూ.19,500ల గౌరవ వేతనాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు గోల్కొండ మొగిలి, సదానందం, రాజయ్య, కరుణాకర్, రత్నాకర్, దేవేందర్ రెడ్డి, భద్రయ్య, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# ఓయూలో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ల మహాధర్నా

**- మద్దతుపలికిన విద్యార్థి సంఘాలు**

**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 15 ప్రభాతవార్త :**



తమను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు తలపెట్టిన మహాధర్నా విజయవంతంగా ముగిసింది. రాష్ట్ర వ్యాప్తంగా 12యూనివర్శిటీల నుంచి హాజరైన కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు శనివారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రధాన రహదారి పక్కన మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. వందలాదిమంది హాజరైన మహాధర్నా ద్వారా కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ల నినాదాలతో ఓయూ మార్మోగింది. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ తమను రెగ్యులరైజ్ చేసేందుకు వెంటనే అధికారులకు ఉత్తర్వులు జారీ చేయాలని కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు సీఎంకు విజ్ఞప్తిచేశారు. ఈ మహాధర్నా కార్యక్రమానికి ఉస్మానియా యూనివర్శిటీ టీచర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ప్రొ.జి.మల్లేశ్ హాజరై కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లకు మద్దతు పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓయూలో ఎన్నో సంవత్సరాలుగా బోధన, పరిశోధన పరిపాలన విధుల్లో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు పనిచేస్తున్నారని చెప్పారు. ప్రొఫెసర్ల డిమాండ్ చాలా న్యాయబద్ధమైనదని అన్నారు. కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులర్ చేయాలని తమ అసోసియేషన్ తరుపున సీఎం కేసీఆర్‌కు విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఓయూ మ్యాథమెటిక్స్ హెడ్ప్రొ.కిషన్, పీడీఎస్‌యు రాష్ట్ర విద్యార్థి నాయకులు ఎస్.నాగేశ్వర్‌రావు, ఏఐఎసఎఫ్ విద్యార్థి నాయకులు ఉదయ్, ఓయూ చీఫ్ వార్డెన్ డా.కొర్రెముల శ్రీనివాస్, ఓయూ బీసీసెల్ డైరెక్టర్ డా.చలమల్ల వెంకటేశ్వర్లు మాట్లాడారు. కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర చైర్మన్ డా.ఏ.పరుశరాం, వర్కింగ్‌చైర్మన్‌డా.డి.ధర్మతేజ, కోచైర్మన్ డా.రాందాస్, నాయకులు దునుకు వేలాద్రి, రామకృష్ణ, ఆజాద్, సుమంత్, సిహెచ్.పరంధాములు, కరుణాకర్‌రావు, నిరంజన్, రాజేష్, లింగయ్య, జితేందర్, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు అధ్యాపకులు అందరిని రెగ్యులరైజ్ చేయాలి

**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 15 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలో 13విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి శనివారం తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ ఆధ్వర్యంలో కేయూలోని యూనివర్శిటీలోని ఇంజనీరింగ్ కో ఎడ్యుకేషన్ కళాశాల ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోద్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 13విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1356మంది కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. డిగ్రీ కళాశాల కాంట్రాక్టు అధ్యాపకులు, పాలిటెక్నిక్ కళాశాల కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్‌కు సంబంధించిన పూర్తి వివరాలను సర్క్యులర్ రూపంలో తీసుకోవడం జరిగింది కానీ ఈరోజు వరకు కూడా రెగ్యులరేషన్ కాకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి యూనివర్శిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో జేఏసీ సెక్రటరీ ఆర్డీప్రసాద్, జేఏసీ కో చైర్మన్ జరుపుల చందులాల్, కోకన్వీనర్ డాక్టర్ అనిల్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ నాగయ్య, డా.మధుకం రావు, డా.శ్రీధర్‌కుమార్, డా.కల్పన, లక్ష్మి, డా.చీకటి శ్రీనివాస్, డా.శ్రీధర్‌రావు, శివప్రసాద్, అమరేందర్‌రెడ్డి, రాజేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ఉద్యమ నేత అభ్యర్థులు వారేరి?

**-వలస నేతలకే అభ్యర్థిత్వమా?**

**-పరకాల సెగ్మెంట్ దృశ్యం!**

**పరకాల- ప్రభాతవార్త:**

పరకాల సెగ్మెంట్‌లో తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన వారికే అభ్యర్థిత్వాన్ని ఇచ్చి తగిన గౌరవం ఇవ్వాలని బిఆర్ఎస్ వర్గీయులు అంతర్గతంగా డిమాండ్ చేస్తున్నారు. ఆ పార్టీకి చెందిన నాయకులే అసంతృప్తి పరులు సగం మందికి పైగా ఉన్నారు. ఎలాంటి బేధాభిప్రాయాలు లేకుండా కార్యకర్తలకు అండగా ఉండే నాయకుడే పరకాల సెగ్మెంట్ అభ్యర్థిత్వం ఖరారు చేయాలని ఆ పార్టీకి చెందిన ఒక వర్గం ఇప్పటికే తెర మీదికి వచ్చింది. ఈ క్రమంలో అధికార పార్టీ నాయకుడొకరు ప్రస్తుత నేతకే అభ్యర్థిత్వం అని ప్రతిపక్ష పార్టీని విమర్శించడంతో రెండు పార్టీల మధ్య ఉన్న విభేదాలు పరకాల ఓటర్లు గుర్తుంచుకోవడం గమనార్హం. నోర్లు పారేసుకోవడం తప్ప అధికార నేతలు చేసిన అభివృద్ధి శూన్యమని మరో పార్టీ స్థానిక అధికార నేతపై మట్టి ఎత్తిపోయడం గమనార్హం. టిఆర్ఎస్ పార్టీలో ఈమడలేక బిజెపి పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్యే అధికారంలో ఉన్న ఎమ్మెల్యేను ఓడించడమే తన లక్ష్యమని భీష్మించుకోవడం కూడా పరకాల ప్రాంతంలో చర్చనీయంశంగా మారింది. ఇప్పటికీ రెండు ప్రధాన ప్రతిపక్ష పార్టీలు అధికార పార్టీని నామరూపాలు లేకుండా చేస్తామని శపథ బద్ధులై ఉండడం కూడా ప్రస్తుత అధికార పార్టీ నేతకు అభ్యర్థిత్వం వస్తుందా? లేక మరొకరికి మారుతుందా అనే సంశయం పార్టీ వర్గీయుల్లో నెలకొంది. అయితే అధికార పార్టీ అధినేత ఆచితూచి అభ్యర్థిత్వం ఖరారు చేసే తూర్పారంలో కొట్టుకుపోయే తాలు ఎంతో అని రాజకీయ విజ్ఞులు సందేహం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య

**పర్వతగిరి, జులై 15, ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య లభిస్తుందని పర్వతగిరి జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ఎండి జలీల్ అన్నారు. శనివారం పేరెంట్, టీచర్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి జలీల్ అధ్యక్షతన వహించగా గ్రామ సర్పంచ్ మాలతి సోమేశ్వర్‌రావు, ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఎందరో ప్రముఖులు చదువుకున్న పాఠశాలలో ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య అందించబడుతున్నదని ఉపాధ్యాయులను కొనియాడారు. విద్యార్థినీ విద్యార్థుల ఇంటి వద్ద ప్రవర్తనను తల్లిదండ్రులు జాగ్రత్తగా గమనించాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరం ఎన్ఎస్పీ



ఉత్తమ ఫలితాల కోసం అందరు కలిసికట్టుగా శ్రమించాలని అన్నారు. ఉత్తమ పేరెంట్‌గా ఎంపికైన బాసాని నగేష్, సర్పంచ్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం సన్మానించారు. ఈ కార్యక్ర మంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తమ అనుభవాలను పంచుకున్నారు. పాఠశాల విద్యా భివృద్ధి కోసం తగు సూచనలు చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు కుసుమ శ్రీధర్, ఎల్‌వంశీ, మోహన్, రమేష్, జి. రాజు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు మహంకాళి బోనాలు

**పరకాల, జులై 15, ప్రభాతవార్త**

పరకాల పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలో ఆదివారం మహంకాళి అమ్మవారి బోనాల పండుగ నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మారే సదానందం తెలిపారు. చైర్మన్ నివాసం నుంచి బయలు దేరే బోనం పండుగకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.




# జీపీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

**-ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ**



**పరకాల, జులై 15, ప్రభాతవార్త**

గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి గ్రామపంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంపు మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12769 గ్రామ పంచాయతీలలో 50వేల మంది గ్రామపంచాయతీ సిబ్బంది రాష్ట్ర వ్యాప్త దీక్షలకు మద్దతుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పరకాల నియోజకవర్గం ఇంచార్జి ఏకు శంకర్‌మాదిగ మద్దతు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులు స్వీపర్లు పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రీషన్లు, డ్రైవర్లు, కారోబార్లు, బిల్ కలెక్టర్లు తదితర కేటగిరిలో నర్సరీ వైకుంఠదామం పార్కు ఆఫీసు నిర్వహిణలో విధులు నిర్వహిస్తున్నారన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది పర్మినెంట్ చేయాలని పిఆర్సిలో నిర్ణయించిన బేసిక్ ప్రకారం గ్రామపంచాయతీ సిబ్బందికి 19వేల చెల్లించాలని పేర్కొన్న వేతనాల కేటగిరి వారిగా సిబ్బందికి నెలకు 15600 కారోబార్ బిల్‌కలెక్టర్లు ఇతర సిబ్బందికి 19వేలు చెల్లించాలని గత పది రోజులుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ సిబ్బంది రాభోయే రోజుల్లో పిలుపునిచ్చిన ఎమ్మార్పీఎస్ పక్షాన పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు బొచ్చు ప్రశాంత్‌మాదిగ, జీపీ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



**రాయపర్తి, జులై 15, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిఅండ్ ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు శనివారం మండలంలోని ఊకల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు బుర్ర రామూర్రి తండ్రి రాజయ ఇటీవల అనారోగ్యంతో మరణించగా బాదిత కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్‌రెడ్డ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి నాగపూరి రాంబాబు, పార్టీ ముఖ్య నాయకులు, రావుల వెంకట్‌రెడ్డి, సదా శ్రీను, ఎంపిటిసి రాజు, దేవేందర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా హాస్టల్‌కు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు విరాళం

**పర్వతగిరి, జులై 15, ప్రభాతవార్త**



పర్వతగిరి మండలంలోని కస్తూర్బా హాస్టల్‌కు కిసాన్ కాంగ్రెస్ జిల్లా అద్యక్షుడు బొంపెల్లి దేవేందర్‌రావు విరాళంగా వాటర్‌పైప్ చార్జింగ్, ఎల్ఈడీ బల్బులను యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అసిల్ హాస్టల్ ప్రిన్సిపాల్‌కు అందిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి ఎర్రబోయిన సాంబరాజు, గ్రామ పార్టీ అద్యక్షులు కత్తుల వెంకన్న, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం

**- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**



**నర్సంపేట, జులై 15, ప్రభాతవార్త**
వైద్యం చేయించుకునే ఆర్థిక స్థోమత లేని ఎంతో మంది నిరుపేదలకు సీఎం రిలీఫ్‌ఫండ్ వరంలా మారిందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 138 మంది లబ్దిదారులకు రూ. 37లక్షల53 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ పథకం కింద వర్తించని అనేక రోగాలకు సీఎం రిలీఫ్‌ఫండ్ సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ ద్వారా వైద్యం చేయించుకోవచ్చన్నారు. తెల్లరేషన్ కార్డు, ఫుడ్ సెక్యూరిటీ కార్డు ఉన్న పేదవారు సీఎం రిలీఫ్‌ఫండ్‌కి దరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎంపిపిలు, జడ్పిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, క్లస్టర్ బాధ్యులు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వం పోడు రైతుల కల్పతరువు



**నర్సంపేట, జులై 15, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మునుపెన్నడు లేని విధంగా పోడు భూములను సాగు చేసుకునే గిరిజన రైతులకు పట్టాలు అందించి కల్పతరువులా నిలిచిందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం నర్సంపేట మండలంలోని ముత్యాలమ్మతండా, ఆకులతండా, ఏనుగల్‌తండా, ఇటుకాలపల్లి, నర్సింగాపురం, కొండసముద్రంతండా, లైన్‌తండా, గ్రామపంచాయతీలకు సంబంధించిన ఆటవీ హక్కుదారులకు మొత్తం 203 ఎకరాలకు గాను 120 పట్టాలను నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దశాబ్దాల తరబడి సాగు చేసుకుంటున్న గిరిజన బిడ్డల సుదీర్ఘకాలపు ఆంక్షలు నెరవేరిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఫారెస్ట్ అధికారుల నిర్బంధంతో వారు సాగు చేసుకుంటున్న భూమిపై ఎలాంటి చట్టపరమైన హక్కులు లేని కారణంగా ఏం చేయాలో తెలియక, పండిన అరకొర పంటలతో జీవనాన్ని గడుపుతున్న గిరిపుత్రులు నేడు వారి సొంత భూములకు శాశ్వత హక్కులు లభించడం ఎంతో సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి, మండల పార్టీ అధ్యక్షులు, రైతు సమన్వయ సమితి సభ్యులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ఇతర ప్రజాప్రతినిధులు, రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వే చేపట్టకుంటే తహసీల్దార్ కార్యాలయం ముట్టడిస్తాం: సీపీఎం

**నెక్కొండ, జులై 15, ప్రభాతవార్త**
నెక్కొండ గ్రామంలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 436, 32లను సర్వే చేసి హద్దులు గుర్తించాలని సిపిఎం మండల కార్యదర్శి ఈదునూరి వెంకన్న డిమాండ్ చేశారు. శనివారం పేదలు వేసిన ప్రాంతంలోని పేదలను సందర్శించి మాట్లాడడం జరిగింది. కలెక్టర్ ఆదేశాలు ఉన్నప్పటికి నెక్కొండ తహసీల్దార్ సర్వేయర్ రెవిన్యూ సిబ్బంది అడుకు పూనుకోవడం అంతర్యం ఏమిటో ప్రజలు ఆలోచించాలని ఆయన పేర్కొన్నారు. సర్వే పనులు చేపట్టకుండా సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముట్టడిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ గ్రామంలోని వివిధ వార్డులకు చెందిన పేదలు కవిత రామక్క సాంబలక్ష్మి, ఎల్లమ్మ, సోమలక్ష్మి, సునీత, కవిత, సంధ్య, సాయమ్మ, నర్సమ్మ, సారమ్మ, జంపయ్య, యాకయ్య, వెంకన్న, రాజు, గోపి,



బాలు, రాజు, జమాల్ సర్వర్, జాబర్ రామచంద్రన్, 50మంది పేదలు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ వైపు

**నల్లబెల్లి, జులై 15, ప్రభాతవార్త**
కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో దేశంలోని ఏ రాష్ట్రంలో లేనివిధంగా ముఖ్యమంత్రి బిఆర్ఎస్ ప్రభుత్వంతో అభివృద్ధి చెందడాన్ని గమనించిన వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు, ప్రజలు బిఆర్ఎస్ వైపు చూస్తున్నారని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని మామిండ్లవీరయ్యపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ముప్పారపు సురేష్, కళ్యాణిలతో పాటు మరికొందరు స్థానిక సర్పంచ్ ఊరటి అమరేందర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పక్షం, ప్రజాపక్షం, బిఆర్ఎస్ ప్రభుత్వమే అని ప్రతి కుటుంబానికి ఏదో రకమైన సంక్షేమ పథకం లబ్ధి అందించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. గత పాలకులు తెలంగాణ ప్రాంతాన్ని నిర్లక్ష్యంగా వదిలేస్తే నాటి ఎడారి ముఖ్యమంత్రి కేసిఆర్ చలవతో సస్యశ్యామలమైన పంట భూమిగా మారిందని అన్నారు. ఈ అభివృద్ధిని గ్రహించిన యువత, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీని బలపరుస్తున్నారని ఆయన పేర్కొన్నారు.



ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకోవడంతో పాటు రాజకీయాలకు అతీతంగా ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్, క్లస్టర్ ఇంచార్జి గండె శ్రీనివాస్, మామిండ్ల మోహన్‌రెడ్డి, ఎంపిటిసి ఏడాకుల రవీందర్, ఉపసర్పంచ్ అనంతరెడ్డి, నాయకులు కిశోర్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిపిపై అవిశ్వాస తీర్మాణం



**చెన్నారావుపేట, జులై 15, ప్రభాతవార్త**
చెన్నారావుపేట ఎంపిపి బాదావత్ విజేందర్‌పై అవిశ్వాసం పెట్టేందుకు తోటి ఎంపిటిసి సభ్యులు తీర్మానించారు. ఈ మేరకు వరంగల్ ఆర్డీవో మహేందర్‌జీని కలిసి వినతిపత్రం అందించారు. మండలంలో ఎంపిపితో 13మంది ఎంపిటిసి సభ్యులు కొనసాగుతున్నారు. ఇందులో పది మంది అధికార పార్టీలో ఉండగా ఒక ఎంపిటిసి కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. కాగా ఎంపిపిలపై అవిశ్వాసానికి పదవి కాలం నాలుగు సంవత్సరాలు పూర్తికావాల్సి ఉంటుంది. ఆ తర్వాతనే తీర్మాణం పెట్టాల్సి ఉంటుంది. ఇందుకు అధికార పార్టీ ఎంపిటిసిలు, ఎంపిపిపై అవిశ్వాసానికి రంగం సిద్ధమయ్యారు. కాగా మరో ఏడాది పదవి కాలం పూర్తి కావస్తుండగా సొంత పార్టీ ఎంపిటిసిలే అవిశ్వాసానికి సిద్ధం కావడం మండలంలో చర్చంశనీయంగా మారింది. వినతిపత్రం ఇచ్చిన వారిలో వైస్ ఎంపిపి కందికృష్ణారెడ్డి, జిల్లా ఫోరం అధ్యక్షుడు విజేందర్‌రెడ్డి, మహేందర్, దారావత్ శ్రీను, పసునూటి రమేష్, రమాదేవి, కడారి సునిత, పరకాల అధ్యక్షులు ఉన్నారు.

## నర్సంపేట వార్త

# పంచాయతీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



**నల్లబెల్లి, జులై 15, ప్రభాతవార్త**
గ్రామ పంచాయతీ సిబ్బందిని ప్రభుత్వం పర్మిమెనెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు ఎండి.యాకుబ్ పేర్కొన్నారు. ఈ నెల 6 నుండి జెఏసీ అన్ని సంఘాల పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మె కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా నల్లబెల్లి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సిబ్బంది గత రెండు రోజులుగా మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ప్రాంగణంలో దీక్షా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి వివిధ పార్టీల నాయకులు సంఘీభావం తెలుపగా పంచాయతీ కార్యదర్శులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా యాకుబ్ మాట్లాడుతూ జీవో నెంబర్ 60 ప్రకారం సిబ్బంది వేతనాలు పెంచడంతో పాటుగ గత ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలన్నారు. కారోబార్, బిల్ కలెక్టర్లకు, సహాయ కార్యదర్శులుగా నియమించాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బందికి బీమా సౌకర్యం కల్పించాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళన కార్యక్రమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి పడాల రాజు, వెంకన్న, రాజ్‌కుమార్, చక్రపాణి, రవీందర్, రాజ్‌కుమార్, కుమారస్వామి, రాజు, కిషన్, వివిధ గ్రామాల సిబనంది తదితరులు ఉన్నారు.

# జిపి కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



**నెక్కొండ, జులై 15, ప్రభాతవార్త**
జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా కన్వీనర్ ఈదునూరి మహేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 12769 గ్రామ పంచాయతీల్లో సుమారు 50వేల మంది కార్మికులు చాలిచాలని వేతనాలతో పనిచేస్తున్నారని తెలిపారు. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలుగా, గ్రామ అభివృద్ధియే దేశ అభివృద్ధి కనుక గ్రామాలలో గ్రామపంచాయతీ చేస్తున్నటువంటి న్యాయమైన డిమాండ్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సూచించారు. గ్రామాలలో పారిశుద్ధ్యం, రోడ్ల శుభ్రత, డ్రైనేజీ, వీధిలైట్లు, త్రాగునీరు, గ్రామాల్లో చెత్తచెదారం లేకుండా శుభ్రంగా ఉంచటంలో గ్రామ పంచాయతీ సిబ్బంది ముఖ్య పాత్రను పోషించడం జరుగుతుందని ఆరోగ్యమే మహాభాగ్యం కనుక కార్మికుల సమస్యల సాధనకై సిబ్బంది సమ్మె చేయడంలో గ్రామాల్లో శుభ్రత లేకుండా అపరిశుభ్రంగా మారి దోమలు, ఈగలతో అంటు రోగాలు, మలేరియా, జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందున కార్మికుల సమస్యలపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎస్‌డబ్ల్యూజెఏ జిల్లా కో కన్వీనర్ అలువాల సైదులు, కమిటీ సభ్యులు బానోతు రాము, సింగం అరుణ్, జంజాల యాకుబ్, జీపీ కార్మికులు శ్రీనివాస్, పాప, వెంకటేశ్వర్లు, బల్ల రాజు, మదర్, నాగమ్మ హైమ వెంకటనర్సమ్మ పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన పీఆర్టీయుటీఎస్



**ములుగు, జూలై 15, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని పీఆర్టీయుటీఎస్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు దేవులపల్లి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి వేం యాకుబ్ రెడ్డిల ఆధ్వర్యంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. గతంలో పనిచేసిన కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య బదిలీపై వెళ్లగా సంఘం పక్షాన ఆయనను కూడా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అలాగే నూతనంగా విధుల్లో చేరిన కలెక్టర్ ఇలా త్రిపాఠిని కూడా పుష్పగుచ ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. అలాగే ములుగు ఆర్డీఓ రమాదేవి సైతం బదిలీపై భూపాలపల్లి వెళ్లగా ఆమెను కూడా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షులు కంచు ప్రభాకర్, గోవిందరావుపేట మండల అధ్యక్షులు కణతల నాగేశ్వర్ రావు, కాసర్ల రమేష్, శ్రీరాముల రవీందర్, కమలాకర్, శ్రీనివాస్, అడిచెర్ల రాజయ్య, పెండ్యాల సలేంద్రం, ఎస్. ముకుందరెడ్డి తదితరులు

# కలెక్టర్ ఇలా త్రిపాఠిని కలిసిన ఎస్టీయూ



**ములుగు, జూలై 15, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఇలా త్రిపాఠిని ఎస్టీయు ఉపాధ్యాయ సంఘం శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్, ప్రధాన కార్యదర్శి శిరుప సతీష్ కుమార్, ఆర్థిక కార్యదర్శి ఇనుగాల సూర్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి సోలం కృష్ణయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు మూడ్ కసన్ సింగ్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు లలిత, ఉపాధ్యక్షుడు బండారు జగదీశ్, ములుగు మండల అధ్యక్షులు ప్రధానకార్యదర్శులు అజ్మీర దశరత్, దాసరి రామ్మూర్తి, గోవిందరావుపేట మండల అధ్యక్షులు జన్ను శ్యామ ్సన్, శ్రీనివాస్ నాయక్, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న కలెక్టర్‌కు వీడ్కోలు



**ములుగు, జూలై 15, ప్రభాతవార్త :**
ములుగు కలెక్టర్‌గా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించిన కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య బదిలీపై వెళ్తుండగా బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఆయన వెంట ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు పోరిక విజయ రాం నాయక్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు కోగిలి మహేశ్ లు పాల్గొన్నారు.

## జీపీ కార్మికులకు మద్దతు తెలిపిన నాయిబ్రాహ్మణ సేవా సంఘం



**ఏటూర్‌నాగారం, జూలై 15, ప్రభాతవార్త:**
గ్రామ పంచాయతీల నిరవధిక సమ్మె 10వ రోజుకు చేరడంతో శనివారం గ్రామ పంచాయతీ కార్మికులకు మద్దతుగా మండల నాయిబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నాయకులు దీక్షా శిబిరాన్ని సందర్శించి వారికి సంపూర్ణ మద్దతు ప్రకటించి దీక్షలో కూర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అన్నారు. పంచాయతీ కార్మికుల సేవలు వెలకట్టలేనివని అన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ సేవా సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల రామచందర్, మండల అధ్యక్షులు దడిగెల లక్ష్మణ్,దడిగెల సత్య నారాయణ, శ్రీరాముల చంద్రశేఖర్, నర్సింహులు, రాజారామ్, శ్రీను, రవి, నకినపల్లి రమేష్, దడిగెల రవి, రాము తదితరులు పాల్గొన్నారు.

## బీసి హక్కులకై పోరాడాలి

### జిల్లా కన్వీనర్ బట్ట మురళీకృష్ణ



**వెంకటాపురం(నూగూరు),జూలై15,ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోనిస్థానిక అర్అండ్‌బి గెస్ట్‌హౌస్ అవరణలో శనివారం నాడు జాతీయ బీసి సంక్షేమ సంఘం ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ములుగు జిల్లా కన్వీనర్ బట్ట మురళికృష్ణ హాజరైయ్యారు ఈసందర్భంగా అయన మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి అని వెనుకబడిన తరగతి కులాల్లో చాలా మంది పేదవారు ఉన్నారు అని ఈరెండు మండలాల్లో ఉన్న సమస్యలు పరిష్కరం అవ్వాలంటే అందరు కలిసికట్టుగా పనిచేయాలి అన్నారు జనగణనలో బీపి కుల గణన జరిపేంత వరకు పోరాడుతాం అన్నారు.అనంతరం మండల కమీటీ ఎన్నిక నిర్వహించారు మండల ప్రధానకార్యదర్శిగా గగ్గూరి రమేష్,ఉపాద్యక్షుడిగా బట్ట శ్రీనివాసరావు,యూత్అద్యక్షుడిగా వెన్నల నవీన్,సెక్రటరిగా డెక్క చంద్రశేఖర్,మహిళ కార్యదర్శిగా పిల్లల లీలరాణి,మండల మహిళ అద్యక్షు రాలుగా పెనుమచ్చ మాధురిని ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నికైన కమీటీ సభ్యులు బీషీల సమస్యల పట్ల పోరాడి వారి సమస్యల పరిష్కరానికి కృషిచేయాలన్నారు అననంతరం వారికి నియమక పత్రాలను అందజేశారు ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు అళ్ళ రాణి, శ్రీకాంత్,మంచర్ల నాగేశ్వరావు,బక్కి నవీన్,బట్టు గోసి,మాటూరి ఎడుకోండలు,గుమ్మెళ్ళ తులసీరామ్,బట్ట తరుణ్, తదితరులు పాల్గోన్నారు.

## విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ



**వెంకటాపురం(నూగూరు), జూలై15,ప్రభాతవార్త:**
మండల కేంద్రానికి చెందిన సాయిమెస్ యాజమాని శాఖమూడి రంజిత్ కుమారుడు భార్గవ్‌సాయి జన్మదినం పురస్కరించుకోని చేయూత స్వచ్ఛంద సేవా సంస్ద అద్వర్యంలో మండల పరిధిలోని సుడిబాక ప్రభుత్వపాఠశాలలోని విద్యార్దులకి వారికి అవసరమైన స్టేషనరి నోట్‌బుక్స్ ,ప్యాడ్‌లు,పలకలు,స్కేల్‌లు,పెన్సి ల్స్ లను పంపిణీ చేశారు.ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాద్యయుడు సవలం పుల్లరావు మాట్లాడుతూ స్టేసనరి పంపీణీ చేసేందుకు తమ పాఠశాలను ఎంపిక చేసుకోవడం పట్ల అనందం వ్యక్తం చేశారు పేదవిద్యార్దులకు సేవా దృక్పదంతో కుమారుడి జన్మదినం సందర్భంగా ఇటువంటి కార్యక్రమం చేయడం పట్ల నిర్వహకులను అభినందించారు ఈకార్యక్రమంలో అంగన్‌వాడి ఉపాద్యయురాలు సుమతి,ఫౌండేషన్ సభ్యులు చిడెం సాయిప్రకాష్,సన్నీ,మనోజ్ తదితరులు పాల్గోన్నారు.

# ములుగు వార్త

## బరిగలపల్లెలో పీటీ సమావేశం




**ములుగు, జూలై 15, ప్రభాతవార్త :**
మండలంలోని బరిగలపల్లెలో పేరెంట్స్ టీచర్స్ సమావేశం శనివారం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి పోషన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనా ్నరు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రగతిని, తీసుకోబోయే చర్యల గురించి చర్చించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులను ప్రతిరోజు రెగ్యులర్‌గా పంపించాలని కోరారు. గ్రంథాలయ వారోత్స వాలను పురస్కరించుకొని నిర్వహించిన పఠనోత్స వ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎస్ఎంసి చైర్మన్ కాగిత రమేష్, సర్పంచ్ గరిగె లత నర్సి ంగరావుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు పోరిక రతన్ సింగ్, విద్యార్థుల తల్లిదండ్రులు నర్సి ంగరావు, బిక్షపతి, శ్రీధర్, నరేష్, మౌనిక, విజయలక్ష్మి, స్వప్న, శ్రీలత, స్వరూప, సుధ లు పాల్గొన్నారు.

## జీవో నెం.46 ను రద్దు చేయాలి

### రెడ్కో చైర్మన్‌కు వినతి పత్రం ఇచ్చిన అభ్యర్థులు

**ములుగు, జూలై 15, ప్రభాతవార్త :**
ములుగు జిల్లాకు గుదిబండగా మారిన జీవో నెం. 46 ను వెంటనే రద్దు చేయాలని ములుగు జిల్లా కానిస్టేబుల్ అభ్యర్థులు రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2022వ సంవత్స రంలో ఎన్నికల నోటిఫికేషన్ సమయంలో జీవో. నెం. 46 ను తీసుకువచ్చిందని దీనితో తామంతా తీవ్రస్థాయిలో నష్టపోయామని ఆవేదన చెందారు. కొత్తగా వచ్చిన జీవోను రద్దు చేసి గతంలో మాదిరిగానే 2016, 2018 లాగేనే కానిస్టేబుల్స్ ను నియమించాలని వారు కోరారు.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

### మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డా. ప్రహ్లాద్

**ములుగు, జూలై 15, ప్రభాతవార్త :**
కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డా. అజ్మీర ప్రహ్లాద్ అన్నారు. ములుగు మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల ఉద్యమ నాయకులు, సీనియర్ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలతో కలిసి శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు నియోజకవర్గంలో మాజీ మంత్రి స్వర్గీయ చందూలాల్ చేసిన అభివృద్ధి సంక్షేమాలు కనిపిస్తున్నాయని తెలిపారు. ములుగు జిల్లా సాధన ఘనత చందూలాల్‌కే దక్కుతుందని ఆయన తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కేసిఆర్, కేటిఆర్ ల నాయకత్వం కింద ములుగు గడ్డపైన గులాబి జెండా ఎగురవేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రతి సమస్యను పరిష్కరిస్తా

### మరోసారి అవకాశం ఇవ్వండి - డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్

**కురవి, జూలై15, ప్రభాతవార్త**

డోర్నకల్ నియోజకవర్గంలోని ప్రతి సమస్యను పరిష్కరిస్తానని డోర్నకల్ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్ అన్నారు. శనివారం మడలంలోని గుండ్రాతిమడుగు, పెద్దతండా, బంచరాయితండా, చౌళ్ళతండాలో ఎమ్మెల్యే తన ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిఆర్ఎస్‌పార్టీతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు ఎంతో లబ్ధిపొందుతున్నారన్నారు. సిఎం కేసీఆర్ రైతుపక్ష పాతి అని అనేక రైతు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాడన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే మళ్లీ కరెంట్ కష్టాలు తప్పవన్నారు. గుండ్రాతిమడుగు పాఠశాలలో మన ఊరు-మన బడి కార్యక్రమంలో రూ.20లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. శివారు తండాల్లో రూ.30లక్షతో సీసీరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గ్రామీణ ప్రజల నుండి ఇండ్లులేని నిరుపేదలకు పెద్దమొత్తంలో అభ్యర్ధనలు రావడంతో మరో 130గృహాలను వారికి మంజూరు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, తోట లాలయ్య, గార్లపాటి వెంకట్‌రెడ్డి, భరధ్వజరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపటిసిలు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఇలా త్రిపాఠి

**ములుగు, జూలై 15, ప్రభాతవార్త :**



ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో అడిషనల్ కలెక్టర్‌గా విధులు నిర్వర్తించిన ఇలా త్రిపాఠి శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ములుగు జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అడిషనల్ గా ఎంతో సమర్ధవంతంగా విధులు నిర్వర్తించిన ఇలా త్రిపాఠి ఆమె పనిపట్ల ఉన్న నిబద్ధతను గుర్తించి ములుగు కలెక్టర్‌గా పోస్టింగ్ ఇచ్చినట్లు తెలుస్తుంది.

# విగ్రహ ప్రతిష్టాపనకై పనులు వేగవంతం చేయాలి



**మహబూబాబాద్, జూలై15, ప్రభాతవార్త**

భారత సంగ్రామ పోరాట యెధుడు, వందేమాతరం ఉద్యమంలో పాల్గొన్న గొప్పవ్యక్తి స్వర్గీయ శ్రీ నూకల రాంచంద్రారెడ్డి విగ్రహ ప్రతిష్టాపనకు చేపడుతున్న పనులను వేగవంతంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లాకేంద్రంలోని కురవి రోడ్‌లో ఈవియం గొడౌన్ ఎదురుగా 371/1లో 23గుంటల స్థలంలో సుమారు 50లక్షలతో ఏర్పాటు చేస్తున్న రాంచంద్రారెడ్డి విగ్రహ ప్రతిష్టాపన ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. భారత సంగ్రామ పోరాటంలో 1930లో, వందేమాతరం ఉద్యమంలో కూడా చురుకుగా పాల్గొనట్లు తెలియజేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆదేశించిన విధంగా నూకల రాంచంద్రారెడ్డి విగ్రహ ప్రతిష్టాపనకు పనులు వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారి సమ్మిరెడ్డి, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, తహశీల్దారు ఇమ్మానియేల్, మున్సిపల్ ఇంజనీర్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గని కార్మికులకు వేజ్‌బోర్డు ఏరియర్స్ చెల్లించాలి



**భూపాలపల్లి, జూలై15, ప్రభాతవార్త**

సింగరేణి కార్మికులకు సాధించుకున్న వేజ్‌బోర్డు ఏరియర్స్‌ను తక్షణమే విడుదల చేయాలని ఐఎన్‌టియుసి భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య డిమాండ్ చేశారు. పట్టణంలోని బ్రాంచీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేతన ఒప్పందంకు సంబంధించిన 23 నెలల ఏరియర్స్ బకాయిలను ఏక కాలంలో చెల్లించాలని, గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం సగం ఏరియర్స్ చెల్లించి మిగతా సగం ఎగ్గొట్టడం జరిగిందని అన్నారు. 11వ వేతన ఒప్పందం విషయంలో కోలిండియా యాజమాన్యం, పాలక ప్రభుత్వాలు జాప్యం చేయగా కార్మికులు, కార్మిక సంఘాలు చేపట్టిన పోరాట ఫలితంగా అమలు చేయటం జరిగిందని వివరించారు. బకాయిల విషయంలో మరో మారు సమ్మె చేయకుండా ఉండాలంటే ఏక కాలంలో ఏరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు సిరంగి రాజయ్య, వేణుగోపాల్, శనిగరం శ్రీనివాస్, బి రాములు, బండి శ్రీనివాస్, బండి వెంకటేశ్వర్లు, పొనగంటి క్రిష్ణ, సిహెచ్ లక్ష్మినారాయణ, సిహెచ్ రాజేష్, గుడుదుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాకు సీఎం కేసీఆర్ బాస్

### పార్టీకోసం ప్రతి కార్యకర్త పనిచేయాలి

### ఎమ్మెల్యే శంకర్‌నాయక్

**మహబూబాబాద్, జూలై15, ప్రభాతవార్త**

నాకు సిఎం కేసీఆర్ బాస్ అని ఆయన ఎం చెపితే అదే చేస్తానని అవసరమైతే ఆయన కోసం చావమంటే చస్తానని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. శనివారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని పార్టీ కార్యకర్తలే ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పార్టీకోసం పనిచేసే కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, అసెంబ్లీ సమావేశాల్లో తప్పా మిగతా రోజుల్లో నియోజకవర్గంలోనే ఉంటూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్నానని అన్నారు. రేవంత్‌రెడ్డి ఇష్టం వచ్చినట్టు రైతుల గురించి మాట్లాడటాన్ని ప్రతి కార్యకర్త తిప్పికొట్టాలన్నారు. గ్రామ సర్పంచ్‌లకు పెండింగ్‌లో ఉన్న బకాయిలు ఇప్పించే బాధ్యత నాదని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులకు రైతులు కర్రుకాల్చి వాత పెడుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాలి

**భూపాలపల్లి, జూలై15, ప్రభాతవార్త**

సీజనల్ వ్యాధుల నివారణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా సంబందిత శాఖ అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నివారణపై శనివారం కలెక్టర్ చాంబర్‌లో సంబందిత శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. వర్షాకాలంలో దోమలు వ్యాపించి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని, దోమల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో గ్రామీణ ప్రాంతంలో అవగాహన కల్పించాలని, పారిశుద్ధ్య, ఆరోగ్య కమిటీలను భాగస్వామ్యం చేస్తూ ప్రచారం నిర్వహించాలన్నారు. నీటి లీకేజీలు లేకుండా చర్యలు తీసుకోవాలని, మిషన్ భగీరథ నీటిని తనిఖీ చేయాలని, ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో ఈనెల 20న జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవంను పక్కా ప్రణాళికతో నిర్వహించాలని, జిల్లాలో 1 నుండి 19 సంవత్సరాల లోపు వారికి ఆల్బెండాజోల్ 400 ఎంజి మాత్రలను నులి పురుగు నివారణకై అందించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాల విద్యార్థులకు మాత్రలు అందించాలని, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమీక్షలో డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ దనసరి శ్రీరాం, డిఆర్‌డిఓ పురుషోత్తం, జిల్లా సంక్షేమ అధికారి శైలజ, డిపిఆర్‌ఓ వి శ్రీధర్, డిపిఓ ఆశాలత, ఈఈ నిర్మల, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ఉమాదేవి పాల్గొన్నారు.



# విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### జూనియర్ సివిల్ కోర్టు జడ్జి సరిత



**తొర్రూరు, జులై 15, ప్రభాతవార్త**

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని స్థానిక జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మట్ట సరిత తెలిపారు. డివిజన్ కే ంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ విద్యార్థులకు న్యాయవిజ్ఞానం అవసరమని అధ్యాపకులు విద్యా బోధనతోపాటు విద్యార్థులకు రాజ్యాంగం ద్వారా సక్రమించిన ప్రాథమిక హక్కులను, బాధ్యతలను తెలియజేయాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు ఎవరూ పాల్పడినా రాజ్యాంగం మేరకు శిక్షంచబడతారన్నారు. పాఠశాలలో, కళాశాలలో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయన్నారు. మాజీ భారత రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్‌కలాం ఆశయాల కనుగుణంగా ఉత్తమ పౌరులుగా రాణించాలన్నారు. అంతకుముందు విద్యార్థులకు ఫోక్సో, ర్యాగింగ్ నిషేద చట్టం, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలల అక్రమ రవాణా తదితర చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గండ్రాతి సతీష్, కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ శ్రీనివాసరావు, ఏజీపీ ప్రవీణ్ రాజు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బానోతు లాలు నాయక్, కార్యదర్శి, ధరావత్ నాగేశ్వర్, కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ బరిగెల నారాయణ, న్యాయవాదులు శ్రీనివాస్, రామకృష్ణ, అశోక్, నాగరాజు, కృపావతి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమార్కులపై చర్యలు తీసుకోండి

### వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్

### ఆయా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం

**ఐనవోలు, ప్రభాతవార్త**

చెరువుల నుండి మొరం తీసి శిఖం భూముల్లో అక్రమ వెంచర్లు నిర్మిస్తున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం హన్మకొండ ప్రశాంత్‌నగర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఇరిగేషన్, పంచాయితీరాజ్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పున్నేలు గ్రామంలో గల రంగసముద్రం చెరువు, బాబాయికుంట నుండి ఎలాంటి అనుమతులు లేకుండా మొరం తీసి చెరువు శిఖం భూముల్లో అక్రమ వెంచర్లకు తరలిస్తున్నారని ఎమ్మెల్యేకు రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిబంధనలకు విరుద్ధంగా చెరువుల్లో మొరం తీసి శిఖం భూముల్లో అక్రమ వెంచర్లు నిర్మించి ఆయకట్టు రైతులకు సాగునీరు రాకుండా చేసిన కబ్జాదారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. రెవెన్యూ ఇరిగేషన్, మైనింగ్, పోలీస్‌శాఖల అధికారులు సమన్వయంతో మంగళవారం పున్నేలు గ్రామాన్ని సందర్శించాలని ఆదేశించారు. ఇట్టి విషయంపై ఎమ్మెల్యే హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులకు మైనింగ్‌శాఖ ఏడి నోటీస్ జారీ చేశారు. రైతులు వద్ద నుండి అందిన ఫిర్యాదు మేరకు మైనింగ్‌శాఖ అధికారులతో కలిసి రెవెన్యూ, ఇరిగేషన్‌శాఖ ల అధికారులు మంగళవారం పున్నేలు రంగసముద్రం చెరువు, బాబాయికుంటలను సందర్శించాలని పేర్కొంది. సమావేశంలో ఇరిగేషన్ ఈఈ ఆంజనేయులు, డిఈ రాజు, ఎంపీడీవో వెంకటరమణ, ఎంపీవో రఘుపతిరెడ్డిలు తదితరులు ఉన్నారు.

# అధికారులు కను సన్నుల్లో అప్పలోను కుంట

### చెరువు భూమిని అక్రమిస్తున్న కబ్జాదారులు
### మట్టిని తోడిన వారిపై చర్యలు శూన్యం
### అధికారుల తీరుపై స్థానిక రైతులు ఆగ్రహం

**మామునూర్ జూలై15 ప్రభాతవార్త:** ప్రభుత్వ చెరువు శిఖం భూములు కబ్జాకు గురైనా చెరువులో మట్టిని తోడి బొందల గడ్డగా మార్చిన మాకు సంబందం లేదంటూ మా కళ్ల ముందు చెరువు ఆక్రమణ జరుగితేనే తప్ప చర్యలు తీసుకొమని సంబంధిత ప్రభుత్వ అధికారులు మాట్లాడడం విడ్డూరంగా ఉందంటున్నారు. చెరువు ఆయకట్టు కింద పంట పొలాలు కలిగిన రైతులు, గ్రామ ప్రజలు సంబంధిత అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**పంటపొలాలకు ప్రమాదం:**

ఖిలావరంగల్ మండలం బోల్లికుంట గ్రామానికి చెందిన అప్పలోను కుంట చెరువు దాదాపు 20 ఎకరాల విస్తీర్ణం 30 నుండి 50 ఏకరాల చెరవు పారకం కల్గిన చెరువు ఆగం అవుతున్న పరిస్థితులు చూసి చెరువు కింద పంటపోలాలు కల్గిన రైతులు ఆవేదన చెందుతున్నారు. ఏండ్ల తడబడి రోజురోజుకు అప్పలోను కుంట చెరువును అక్రమిస్తూ హద్దులు చెరువుతూ, రికార్డులు మార్చి భూమిని అప్పనంగా అనుభవిస్తున్న వారిపై సంబందిత అధికారులు చర్యలు తీసుకొవడం లేదని, గతంలో బొల్లికుంట స్మశానం కోసం చెరువు మట్టి తోడిన అనవాలు ఉన్నా చర్యలు తీసుకొలేదని ఇప్పుడు ఊరు కోసం అంటూ మట్టి తోడి బొందల గడ్డగా మారుస్తూ సోమ్ము చేసుకోని పంట పోలాలను ఆగం చేసి రైతుల కడుపులు కొడుతూ బుక్కేడు బువ్వకు దూరం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బొందలుగా మారిన చెరువులోకి దాహం కోసం వెళ్లిన పశువులకు, ఒక వేల ఈతకు వెళ్లే పిల్లలకు ప్రమాదం జరిగితే భాద్యత ఎవరు అని ప్రశ్నిస్తున్నారు.

**అధికారుల అండదండలు:**

అప్పలోను కుంట చెరువు మట్టి తోడి ఇరువై రోజులు దాటిన ఓ అధికార పార్టీ (మాజీ కార్పోరేటర్ భర్త) నాయకుడి పై చర్యలు తీసుకోక పోవడం పట్ల సంబందిత ఇరిగేషన్ అధికారి పట్ల రైతులు, గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెరువు భూమిని తోడుటకు జీవోలు ఉన్నాయా ప్రభుత్వ పనులకు చెరువు మట్టి ఏలా వాడుతారు అని చెరువును కాసాడాల్సి న అధికారి పైగ మా కళ్ల ముందు మట్టి ఆక్రమణ జరుగుతేనే తప్ప చర్యలు తీసుకొయని చెప్పడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అధికారి కను సన్నుల్లోనే చెరువు మట్టి తోడుతున్నారని తోడిన మట్టి ఎక్కడ పోశారో సాక్షాదారాలు ఉన్నా వాహనాల ఆధారాలు ప్రింట్ మీడియాలో ప్రచురితమైన చర్యలకే కాదు కనీసం చెరువు పై విచారణ చేపట్టిన దాఖలాలు లేవని ఇరిగేషన్ అధికారులపట్ల అసహనం వ్యక్యం చేస్తున్నారు. ప్రభుత్వ ఉన్నత అధికారులు చోరవ తీసుకొని అప్పలోను కుంట చెరువు ను కాపుడాలని పంట పొలాలకు నీటి కొరత లేకుండ చూడాలని రైతులు గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.





## మల్టీ పర్సస్ విధానాన్ని కార్మిక చట్టంలో పొందు పర్చాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి

**ఎల్కతుర్తి జూలై15 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో స్థానిక ఎంపిడిఓ కార్యలయంలో ఎనమిది రోజులుగా దీక్షలో పాల్గొన్న పంచాయతీ కార్మికులకు సి.పి,ఐ నాయకులు దీక్షకు మద్దతు పలికారు. ఈ సందర్బంగా కర్ర బిక్షపతి మాట్లాడుతూ కార్మిక చట్టంలో పొందుపరిచి కనీస వేతన చట్టం అమలు చేయాలనీ గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె నేటికీ పది రోజులు సాగుతుందన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట బిక్షపతి రావడం జరిగింది. మండలం లోని గ్రామపంచాయతీ సమ్మెలో భాగంగా వంట వార్పు కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్బంగా తోట బిక్షపతి మాట్టాడుతూ మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కార్మిక చట్టంలో గ్రామపంచాయతీ వార్డుల పారిశుద్ధం కోసం అహర్నిశలు పనిచేస్తున్న కార్మకులకు కనీస వేతనం కూడా ఇవ్వలేని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గ్రామపంచాయతీ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీలు శుభ్రంగా ఉంటేనే గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కరెంటు కార్మికులు కారోబార్లకు పారిశుద్ధ కార్మికులకు ప్రభుత్వమే ఒక చట్టం చేసి వారికి ఒక నిధి కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదర్ శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి, మంచాలు, తిరుపతి, ఆదరి రమేష్, సిపిఐ మండల కార్యదర్శి ఉట్కూరు రాములు, మండల సహకార దర్శి శనిగారపు రాజకుమార్, గ్రామపంచాయతీ కార్మికుల అధ్యక్షులు రవీందర్రావు, వెంకటేశ్వర్లు ఎర్ర సునీల్ జీ రమేష్ కొమురయ్య దాట్ల కుమారస్వామి కోమల స్వరూప అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.



## గౌడ సంఘం తూర్పు కన్వీనర్‌గా మిట్ట నిశాంత్



**వరంగల్ జూలై15 ప్రభాతవార్త:** తెలంగాణ గౌడ సంఘం సమావేశం హన్మకొండలో నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ గౌడ్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు గట్టు రమేశ్ గౌడ్ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు పోశాల పద్మ గౌడ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఉత్సాహ వంతులకు గౌడ సంఘం బాధ్యులను చేస్తూ ప్రకటించింది. అందులో బాగంగా వరంగల్ తూర్పు నియోజవర్గం కన్వీనర్‌గా మిట్ట ప్రశాంత్ గౌడ్‌ను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సంధర్బంగా రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గౌడ కులస్తులు ఇకే తాటిపైకి రావాలని గౌడ సంఘానికి సంయుక్తంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రానున్న రాష్ట్ర ఎన్నికల్లో మూడు ఎంపి స్థానాలు, పది ఎమ్మెల్యే స్థానాలు అన్ని రాజకీయ పార్టీలు గౌడ కులస్తులకు కెటాయించాలని డిమాండ్ చేశారు. యువత రాజకీయంగా ముందంజలో ఉండాలని గౌడ సంక్షేమానికి కృషి చేయాని సూచించారు. తన నియామకానికి సహకరించిని రాష్ట్ర నాయకులకు కార్యదర్శులకు జిల్లా నాయకులకు పెద్దలకు మిట్ట ప్రశాంత్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎల్కతుర్తి ఎస్సైగా గూడూరి రాజ్ కుమార్



**ఎల్కతుర్తి జూలై15 ప్రభాతవార్త:** ఎల్కతుర్తి మండలానికి కొత్త ఎస్సైగా గూడూరి రాజ్ కుమార్‌నునియమిస్తూ వరంగల్ సి.పి ఎవి రంగనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో విధులు నిర్వహిస్తున్న జక్కుల పరమేష్‌ను వరంగల్ విఆర్‌కి బదిలీ చేసినట్లు పోలీసు వర్గాలు తెలియ చేశారు. ఎదీ ఎమైన అన్ని మండలాల్లో భిమధేవరపల్లి ధర్మసాగర్ కమలాపూర్ తది మండలాల్లో పని చేస్తున్న ఎస్సైలు బదిలి కావడం పై చర్చ ఏమిటంటే రెండు ఏళ్లకొక్కసరి స్థల చెలనం చెందాల్సి ఉండగా ఎలక్షన్ ముందు ఉండేదాన్ని బట్టి కొందరు అధికారులను బదిలీ చేయాల్సి వచ్చిందనీ పోలీస్ వర్గాలు తెలిపారు.




## అండేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం

### అందజేసిన వరంగల్ తూర్పు ఎస్సీ మోర్చనాయకులు



**వరంగల్ జూలై15 ప్రభాతవార్త:** డాక్టర్ బి.ఆర్ అంబెద్కర్ ఆశయాలకు తూట్లు పోదుస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని నడుపుతున్న బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ. ఎస్టీ కులాల అభివృద్ధిని అంకెలలో చూపిస్తుందని దళిత మోర్చా నాయకులు అన్నారు. శనివారం కొండేటి శ్రీధర్, మాదాసు రాజు, మార్టిన్ లూథర్‌ల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి. బాబాసాహెబ్ అంబెద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్యంగా వారు మాట్లాడుతూ దళిత బంధు పేరు పేపర్లో మాత్రమే జీవితాల్లో వెలుగులు నింపడం లేదని అబద్దపు హామీలు ఇస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీలను ఆశల పల్లకిపై తిప్పుతుందని అన్నారు. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకునే విధంగా అబద్దపు వాగ్దానాలతో దళిత ముఖ్యమంత్రి, 3ఎకరాల భూమి, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళిత బంధు పథకం బిఆర్ఎప్ పార్టీ పాలనలో ఎస్సీ, ఎస్టీల సమాజాన్ని చిన్న చూపు చూస్తుందని అన్నారు. అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి ఎమ్మెల్యే కార్పోరేటర్ల ప్రమేయం లేకుండా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో దళత బంధు, డబుల్ జెడ్ రూమ్స్ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నలిగంటి నర్సింగం, ఉపాధ్యక్షులు దండు చక్ర పాణి, పోలెపాన జనార్ధన్ ఇల్లందుల కిషన్, దామెర సదానందం, గొర్రె కోటి, తగరపు బాబు, జన్ను సుబ్రమణ్యం, ప్రవీణ్ అయ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల డిమాండ్స్‌ను అంగీకరించాలి

### ఎఐటియుసి కార్యదర్శి తోట బిక్షపతి



**భీమదేవరపల్లి జూలై15 ప్రభాతవార్త:** పంచాయితీ కార్మికుల డిమాండ్స్ వెంటనే అంగీకరించాలని జిల్లా ఎఐటియుసి కార్యదర్శి తోట బిక్షపతి అన్నారు. శనివారం ఎంపిడివో కారాలయం ఎదుట పంచాయితీ కార్మికులు సమ్మె 10వ రోజు సంధర్బంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు అదరి శ్రీనివాస్. ఎఐటియుసి జిల్లా కోశాధికారి తిరుపతి ఆధ్వర్యంలో సమ్మె శిభిరానికి ముఖ్య అతిదిగా ఎఐటియుసి కార్యదర్శి తోట బిక్షపతి పాల్గొని మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా గ్రామాల్లో వెట్టి చాకిరి చేస్తూ చాలి చాలని జీతాలతో జీవనం సాగిస్తూ పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికులకు జీవనంపై వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయితీల కార్మికులకు పర్మినెంట్ ఉధ్యోగులుగా పరిగనలోకి తీసుకోని ఉధ్యోగ భద్రత కల్పించాలని వేతనం పెంచి వారి కుటుంబాలను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. పారిశుధ్య కార్మికులు లేకపోతే గ్రామాలు మైల పడుతాయని వర్షాకాలం వేల వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని వెంటనే ప్రబుత్వం ఈ సమస్యను పరిష్కరించే చర్చలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధోని రమేశ్, ధర్మల్ రాంమూర్తి, ఆలో గ్రామపంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



## ఐఎన్‌టీయుసీ 327యూనియన్‌లో భారీగా చేరికలు



స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 15 (ప్రభాతవార్త) : ఐఎన్‌టీయుసీ జనగామ జిల్లా అధ్యక్షులు నీలం ఐలేష్ అధ్యక్షతన జిల్లాకేంద్రంలోని 327యూనియన్ భవనంలో జరిగిన ఐఎన్‌టీయుసీ 327విద్యుత్ ఉద్యోగుల యూనియన్ కార్యవర్గ సమావేశం జరిగిందని, ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్ హాజరయ్యారని ఆయన సమక్షంలో 327యూనియన్ చేస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితులై సుమారు పదిహేను మంది కార్మికులు హెచ్52 యూనియన్ నుంచి 327 యూనియన్‌లో చేరారని ఐలేశ్ శనివారం తెలిపారు. చేరిన వారిలో రమేష్ గిరి, సతీష్, అరుణ ఉన్నారని తెలిపారు. 327యూనియన్ నిరంతరం కార్మికుల శ్రేయస్సు కోసం పనిచేస్తుందని రాష్ట్ర వ్యాప్తంగా కార్మికుల హక్కులకోసం పోరాటం చేస్తున్న ఏకైక యూనియన్ 327మాత్రమేనని శ్రీధర్ చెప్పడం జరిగిందని అన్నారు. యూనియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలను సమస్యలపై చేసుననత్న పోరాటాలను గమనిస్తున్న వివిధ సంఘాల నాయకులు కార్మికులు తమవైపు చూస్తున్నాం ``న్నారు. ఇంకా ఐఎన్‌టీయుసీ 327లో చేరడానికి చాలామంది సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సందర్భంగా డివిజన్ నుంచి నూతనంగా 327యూనియన్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎండి.ఫయాజ్, కోశాధికారి గబ్బెట సుధాకర్‌ను నియమించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర నాయకులు 327యూనియన్ జనగామ జిల్లా కార్యదర్శి సిహెచ్.నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు వీరాంజనేయులు, రవీందర్‌రెడ్డి, పెద్దిరెడ్డి, ఘనపూర్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఒడ్డెపల్లి యాదగిరి, భోసాని రాజ్‌కుమార్, యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నట్లు ఐలేష్ తెలిపారు.

## దేవాదాయ శాఖ భూములపై సర్వే

జనగామ, జూలై 15 (ప్రభాతవార్త) :



దేవాదాయ శాఖ భూములపై శనివారం జనగామ జిల్లాకేంద్రంలో సర్వే నిర్వహించి హద్దులను ఏర్పాటు చేశారు. ఈమేరకు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, ఈవో జనగామ కలెక్టరేట్ ప్రాంగణంలోని దేవాదాయ శాఖకు చెందిన భూమిని సర్వేలో భాగంగా జిల్లా సర్వేయర్ అధికారులతో కలిసి ఆక్రమణకు గురికాకుండా ఉండేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా సర్వేయర్ సూచనల మేరకు హద్దులను నాటారు. దీంతో కలెక్టరేట్ ఎదురుగా నివసిస్తున్న ప్రజలు వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేశారు. వారి కాలనీలలోకి వెళ్లేందుకు దారులు కూడా లేకుండా చేశారని వారికి భూములు అమ్మినవారు మోసం చేశారని అధికారులు దయచేసి వారికి వెళ్లేందుకు దారిని కల్పించాలని కోరారు. మొత్తంగా దేవాదాయశాఖ ఏఓ స్పందిసూనత రెండు దారులకు గాను ఒక దారిని మూసివేసి మరోదారిని తెరిచి ఉంచారు. ఈలోగా అధికారులతో మాట్లాడి చర్చించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జనగామ జిల్లా ఉమ్మడి వరంగల్ జిల్లా దేవాదాయ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వారి వారకళ్యాణం

చిల్పూర్, జూలై 15 (ప్రభాతవార్త) :



చిల్పూర్ మండలం వెంకన్న సన్నిధిలో శనివారం వేదమంత్రోచ్చ రణలతో అంగరంగ వైభవంగా కన్నుల పండువగా శ్రీబుగులు వేంకటేశ్వరస్వామివారి వారకళ్యాణంను అర్చకులు నిర్వహించారు. ఈ కళ్యాణాన్ని భక్తులు కన్నుల పండువగా తిలకించారు. వివిధ గ్రామాల నుంచి పట్టణాల నుంచి కళ్యాణం తిలకించేందుకు భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు. స్వామివారి కళ్యాణం అనంతరం అన్నదాతలు హైదరాబాద్ వాస్తవ్యులు బాలమురళీ వెంకటసుబ్రహ్మణ్యం-శ్రీలక్ష్మీవల్లి అన్నదాన ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, ముఖ్య అర్చకులు బి.రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది రమేష్, విశాల్, శేఖర్ పాల్గొన్నారు.

## ఎల్‌వోసీ అందచేసిన నాగపురి కిరణ్‌కుమార్

బచ్చన్నపేట, జూలై 15 (ప్రభాతవార్త) :

మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామ నిరుపేద గౌడ సామాజిక వర్గానికి చెందిన బాల్నే రమేష్ ఇటీవల రోడ్డుప్రమాదంలో తలకు తీవ్రగాయాలు కాగా, వైద్యానికి పెద్దమొత్తంలో ఖర్చు అవుతుండడంతో బాధితుడు పేద కుటుంబం కావడంతో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్‌కుమార్ వెంటనే స్పందించి రూ.2.50లక్షల ఎల్ఓసీని మంజూరు చేయించి ఆ ఎల్ఓసీ మంజూరు పత్రాన్ని ఆస్పత్రిలో బాధిత కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈసందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్‌ను మంజూరు చేయించిన నాగపురి కిరణ్‌కుమార్ గౌడ్‌కు జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సిద్దు, బచ్చన్నపేట పీఏసీఎస్ డైరెక్టర్ వేముల లక్ష్మణ్‌గౌడ్, ఆంజనేయులు, కొట్టల నరేష్, బొంగోని భాను, ప్రవీణ్, ఉదయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎస్ఎంసీ చైర్మన్ గొల్లపల్లి బాపురెడ్డి

బచ్చన్నపేట, జూలై 15 (ప్రభాతవార్త) :



మండలకేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో శనివారం ఎస్ఎంసీ చైర్మన్ గొల్లపల్లి బాపురెడ్డి మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా తిని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడు పాఠశాలలు ప్రారంభమై నెలరోజులు గడిచిన సందర్భంగా పాఠశాలలో ఉన్న సమస్యలు తెలుసుకొని విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఎలా వడ్డిస్తున్నారని వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన పరిశుభ్రమైన పౌష్టికాహారం అందించాలని మధ్యాహ్న భోజన కార్మికులకు సూచించారు. అలాగే గత రెండు సంవత్సరాల కాలం నుంచి మధ్యాహ్న భోజన కార్మికులకు రావాల్సిన వేతనాలు ప్రభుత్వం వెంటనే మంజూరు చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గత మూడు సంవత్సరాల కాలం నుంచి గ్రామపంచాయతీకి సంబంధించిన మురుగునీరు పాఠశాల ఆవరణలో చేరి ఈగల దోమలు బారిన పడి విద్యార్థులు ఆరోగ్యాలు నష్టపోతున్నప్పటికీ సంబంధిత అధికారులు స్పందించడం లేదని తక్షణమే పాఠశాల ఆవరణలోకి వచ్చే గ్రామపంచాయతీ మురుగునీరు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ద్వారా బయటకు పంపించాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉన్నారు.

## తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షులుగా రాజు

జఫర్‌గఢ్, జూలై 15 (ప్రభాతవార్త) :



జఫర్‌గఢ్ మండలంలోని ఉప్పుగల్ గ్రామానికి చెందిన గద్దం రాజును తెలంగాణ గౌడసంఘం జనగామ జిల్లా అధ్యక్షులుగా నియమించడం జరిగిందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడు నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణ్‌రావు, నియామకానికి కృషిచేసిన రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు గట్టు రమేష్, రాష్ట్ర కార్యదర్శి తీగల లక్ష్మణ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గౌడసంఘం సమస్యల సాధనకోసం అందరితో కలిసి పోరాటం చేస్తానని అన్నారు.

## అనారోగ్యంతో మృతిచెందిన కుటుంబానికి ఆర్థిక సాయం

చిల్పూర్, జూలై 15 (ప్రభాతవార్త) :

మండలంలోని శ్రీపతిపల్లి గ్రామంలో పొలబోయిన సాంబరాజు(26) అనే వ్యక్తి శుక్రవారం రాత్రి మృతిచెందాడు. ఈసందర్భంగా వారి కుటుంబాన్ని మత్స్యశాఖ సొసైటీ డైరెక్టర్ నీలరాజు పరామర్శించి రూ.2వేలు ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో ఊరడి శ్రీనివాస్, కండ్లకోలు బాలరాజు, మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులు గుర్రపు వెంకటేశ్వర్లు, గ్రామ ముదిరాజ్ అధ్యక్షులు పిట్టల కిష్టయ్య, పుప్పాల రవి, పొలబోయిన నరేష్, పిట్టల రాజు, కావటి రాజు, ఎల్లయ్య, ముదిరాజ్ కులబంధువులు పాల్గొన్నారు.

## చదువుతోనే ఏదైనా సాధించవచ్చు


జఫర్‌గఢ్, జూలై 15 (ప్రభాతవార్త) :



విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను చేరాలంటే చదువే ముఖ్యమని జడ్పీటీసీ బేబి శ్రీనివాస్ అన్నారు. తిమ్మంపేట జడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశానికి జఫర్‌గఢ్ జడ్పీటీసీ ఇల్లందుల బేబి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు ప్రతీ ఒక్కరు హాజరు కావాలని, ప్రభుత్వ విద్యార్థులకు ఎంతో నాణ్యమైన ఉపాధ్యాయులచే విద్యాభ్యాసం అందించడం జరుగుతుందని, ప్రభుత్వం విద్యార్థులకోసం పుస్తకాలు, నోట్‌బుక్స్,యూనిఫాం అందించడమే కాకుండా మధ్యాహ్న భోజనం పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. గత ఏడాది తరగిలో ఫస్ట్‌ర్యాంక్ వచ్చిన విద్యార్థులకు బ్యాడ్జీలను అందచేశారు. విద్య ద్వారానే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించగలుగుతారని, ఉన్నతమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని లక్ష్యసాధనలో విద్యార్థులు నిరంతరం కృషిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికుడు మృతి

కొడకండ్ల, జూలై 15 (ప్రభాతవార్త) :



మండలంలోని రామవరం గ్రామానికిచెందిన చెరుకు సైదులు(45) కల్లుగీత కార్మికుడు వృత్తిలో భాగంగా శుక్రవారం సాయంత్రం తాటిచెట్టు మీద నుంచి జారిపడి తీవ్రగాయాలు కావడంతో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో గీత కార్మికుడు చనిపోయాడు. మృతుడికి భార్య,కుమార్తె, కుమారుడు ఉన్నారు. గీత కార్మికుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ గౌడకులస్తులు కోరారు.

# దేశంలో ఇప్పటికీ మారని గిరిజనుల పరిస్థితి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదేళ్లు పూర్తవుతున్నా గిరిజన తండాలలో పరిస్థితి ఎక్కడివక్కడే ఉన్నాయని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు మండల అధ్యక్షులు ధరావత్ శంకర్‌నాయక్, ధరావత్ రమేష్‌నాయక్ అన్నారు. సేవాలాల్ రాష్ట్ర, జిల్లా కమిటీ పిలుపుమేరకు శనివారం నర్మెట మండలంలోని గిరిజన తండాలు, బదియా, రత్నతండా, శివభికియ, సంఘటితండా, లుంబియా తండా, రాళ్లబాయ్‌తండా, అమర్‌సింగ్ తండా, కన్నెబోయిన గూడెం, ధరావత్ తండా, రేకుల తండాలను శంకర్‌నాయక్, రమేష్‌నాయక్ సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదేళ్లు పూర్తవుతున్నా గిరిజన తండాలలో రోడ్లసౌకర్యం లేని పరిస్థితి ఉందని, స్థానిక, స్థానికేతరుల ఎమ్మెల్యే, జడ్పీటీసీ, ఎంపీటీసీ, ప్రజాప్రతినిధులు, పైవిషయాలను దృష్టిలో



పెట్టుకుని ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. తండాలలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో సేవాలాల్ సేన ఆధ్వర్యంలో వచ్చే ఎన్నికల్లో తగిన బుద్దిచెబుతామని అన్నారు. కార్యక్రమంలో సేవాలాల్ సేన మండల అధికార ప్రతినిధి బానోతు రమేష్, ప్రధాన కార్యదర్శి వినోద్, తేజావత్ మోహన్, నేతావత్ అరుణ్, రాజు, సురేష్, వినోద్, అశోక్, రఘు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సరిపడా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలి

### ఎరువులు, విత్తన దుకాణాలను తనిఖీ చేసిన కలెక్టర్

భూపాలపల్లి, జూలై15, ప్రభాతవార్త



జిల్లాలోని రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సకాలంలో అందుబాటులో ఉంచాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం పట్టణంలోని రాంసాయి ఎరువుల, విత్తనాల దుకాణంను ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. వానాకాలం 2023లో జిల్లాలో అవసరమైన మేర విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని, ముందస్తుగా స్టాక్ పెట్టుకొని ఎటువంటి కొరత లేకుండా చూడాలన్నారు. ఈ విషయంలో వ్యవసాయ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులతో సమన్వయంతో ఉంటూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయాధికారి ఎం విజయ్‌భాస్కర్ ఉన్నారు.

## జీపి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

గార్ల, జూలై15 ప్రభాతవార్త:



గత 10 రోజులుగా గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని నిరవధి సమ్మె చేపట్టిన గ్రామపంచాయితీ ఉద్యోగ, కార్మికుల న్యాయబద్ధమైన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఇల్లందు మాజి శాసనసభ్యుడు ఊకే అబ్బయ్య డిమాండ్ చేశారు. సిఐటియు రాష్ట్రకమిటీ పిలుపులో భాగంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో చేపట్టి జీపికార్మికుల సమ్మె శనివారం 10వరోజుకు చేరుకుంది. ఈసందర్భంగా ఆయన సమ్మెశిభిరాన్ని సందర్శించి సంఘీభావాన్ని తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామపంచాయితీలలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని నిత్యం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో వారి కృషి ఎంతో ఉందన్నారు. కరోనా మహమ్మారి విజృంభిస్తున్న తరుణంలో తమప్రాణాలను సైతం లెక్కచేయక ప్రజలకు సేవలందించారని ప్రభుత్వం నిర్లక్ష్యం చేయక వెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. సిఐటియు నాయకులు గిరిప్రసాద్, సంఘం మండల అధ్యక్షులు పిడమర్తి దాసు, ప్రధాన కార్యదర్శి దస్తగిరి, పిడమర్తి రమేష్, శ్రీను, అశోక్, ఉపేందర్, కిషన్, రాజు, కిరణ్, తదితరులున్నారు.

## వైద్య సేవల్లో సింగరేణిదే అగ్రస్థానం

### - ఉద్యోగుల ఆరోగ్యంపై శ్రద్ధతో ప్రత్యేక మెడికల్ క్యాంపుల నిర్వహణ

### - సింగరేణి భవన్‌లో మెడికల్ క్యాంపును ప్రారంభించిన డైరెక్టర్ (పా) బలరాం

కొత్తగూడెం, జూలై 15 - ప్రభాతవార్త: ఉద్యోగులు ఆరోగ్యవంతులుగా ఉంటే సంస్థ కూడా అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని గనులు, కార్యాలయాల్లో కూడా ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని సంస్థ డైరెక్టర్ (పా) బలరాం అన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన మల్టీ స్పెషాలిటీ మెగా వైద్య శిబిరాన్ని ఆయన జీఎం కో ఆర్డినేషన్ సురేష్‌తో కలిసి ప్రారంభించారు. సంస్థ కోట్ల రూపాయలు వెచ్చించి వైద్య విభాగాన్ని ఆధునీకరించిందని, దాదాపు 120 సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల ద్వారా ప్రత్యేక సేవలు అందిస్తుందని అన్నారు. ఇంతేకాక గనుల వద్ద, కార్యాలయాల్లో కూడా ఉద్యోగులకు వైద్య పరీక్షలు నిర్వహించడం కోసం ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నామని అన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని, కాబట్టి దాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనపైన ఉంటుందన్నారు. డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బాలకోటయ్య, వైద్యులు పాల్గొన్నారు. సుమారు 500 మందికి వైద్యసేవలు అందించారు.

## నూతన కలెక్టర్‌ను కలిసిన టీజీవోస్ నాయకులు

కొత్తగూడెం, జూలై 15 - ప్రభాతవార్త: జిల్లా కొత్త కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రియాంక ఆల ఐఏఎస్‌ను తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కార్యవర్గం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షుడు సంగం వెంకటపుల్లయ్య, విజయ్‌కుమార్, వెంకటేశ్వరరావు, అబ్రహం, శీలం శ్రీనివాసరావు, బి.గన్యా, కనకదుర్గ, రామకృష్ణలు కలిసి మొక్కను అందించారు. జిల్లా గెజిటెడ్ అధికారులు, ఉద్యోగులు తమకు పూర్తి సహకారాన్ని అందిస్తారని, జిల్లాని ముందు ఉంచడానికి తమ సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్‌కు తెలిపారు.



పాలకుర్తి వార్త

## ఏబీవీపీ జనగామ నగర ఉపాధ్యక్షులుగా విశ్వనాథుల ఉదయ్, పెండ్లి అరవింద్

జనగామ టౌన్, జూలై 15 ప్రభాతవార్త :



ఏబీవీపీ జనగామ జిల్లాలోని ముఖ్యకార్యకర్తల సమావేశం శనివారం జరగగా సమావేశంలో నూతన నగర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా నగర ఉపాధ్యక్షులుగా విశ్వనాథుల ఉదయ్, పెండ్లి అరవింద్‌లను నియమిస్తున్నట్లు జనగామ జిల్లా కన్వీనర్ తోట హృతిక్‌సాయి ప్రకటించారు. గతంలో వీరు విద్యారంగ సమస్యలపట్ల అనేక రకమైన ఉద్యమాలు చేస్తూ క్రమశిక్షణ కార్యకర్తగా ఉంటూ ఆర్గనైజేషన్ ఎదుగుదలకు క్రియాశీలకమైన భూమిక పోషించారన్నారు. అనంతరం ఉదయ్, అరవింద్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యత అప్పగించినందుకు జనగా జిల్లా కన్వీనర్ హృతిక్‌సాయి, ఎన్నికకు సహకరించిన నగర కార్యదర్శి దొంగోడు వంశీ, తోటి కార్యకర్తలందరికి కృతజ్ఞతలు తెలియచేశారు. నూతనంగా ఎన్నికైన ఉదయ్, అరవింద్‌లకు నవీన్, గణేష్, కర్ణాకర్, నరేష్, భాను శుభాకాంక్షలు తెలిపారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం అందించిన స్నేహితులు

జనగామ కల్చరల్, జూలై 15 ప్రభాతవార్త :



అనారోగ్యంతో వలబోజు పవన్‌కుమార్ (40) మృతిచెందగా 1997కు చెందిన టెన్త్ బ్యాచ్ స్నేహితులు అందరు కలిసి పవన్‌కుమార్ కుటుంబానికి ఆర్థికసాయం అందచేశారు. ఈసందర్భంగా వారి కుటుంబ సభ్యులు భార్య శ్రీదేవి, కుమారుడు గణేష్, కుమార్తె వైష్ణవి లను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలుపడంతో పాటుగా వైష్ణవి పేరుమీద పవన్‌కుమార్ స్నేహితులు రూ.1.50లక్షల విలువైన ఎల్‌ఐసీ బాండ్ డిపాజిట్ చేసి అందచేశారు. మిత్రులు సంతోష్, గణేష్, ప్రభాకర్, శశికుమార్, నాగరాజు, పరమేశ్వర్, రవి, సురేష్ పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి యువకుడి మృతి

స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 15 ప్రభాతవార్త :



వ్యవసాయ భూమి తనపేరు మీద రాయలేదనే మనస్తాపంతో యువకుడు పురుగుల మందుతాగి చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన మండలంలోని తాటికొండ గ్రామంలో శనివారం తెల్లవారుజామున జరిగింది. సీఐ రాఘవేందర్ తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి.. మండలంలోని తాటికొండ గ్రామానికిచెందిన ఎడమ ప్రవీణ్ (23) చిన్నప్పుడే తనకు చుట్టాలైన ఎడమ గట్టయ్య ఇంటికి దత్తతకు వెళ్లడం జరిగిందని, తన దత్తత తల్లిదండ్రులకు సంబంధించిన వ్యవసాయ భూమిని తనపేరు మీద చేయమని వారితో తరుచు గొడవ పడుతుండే వాడని, ఈ క్రమంలో ఈనెల 4వ తేదీ రాత్రి సమయంలో భూమి తనపేరుమీద పట్టా చేయాలని ఇంట్లో గొడవపెట్టుకుని వెళ్లి వ్యవసాయ బావివద్ద పురుగుల మందుతాగినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న బంధువులు ప్రవీణ్‌ను చికిత్స నిమిత్తం హన్మకొండలోని ఏకశిల ఆస్పత్రిలో చేర్పించారు. కాగా, చికిత్స పొందుతూ ప్రవీణ్ శనివారం తెల్లవారుజామున మృతిచెందాడు. మృతుడి భార్య ఎడమ శిరీష ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# కేటికే 5వ గని వద్ద రక్షణపై అవగాహన కార్యక్రమం

*కోల్‌బెల్ట్, జూలై15, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని వద్ద నా రక్షణ...నా బాధ్యత అనే నినాదంతో జూలై 1 నుండి 31 వరకు రక్షణపై జరిగే కార్యక్రమంలో భాగంగా శనివారం కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీఎం సేఫ్టీ ఎస్ సాంబయ్య మాట్లాడుతూ ఇటివల కాలంలో గని వెలుపల కార్మికులకు అధిక ప్రమాదాలు జరుగుతున్నవని, వాటిని నివారించుటకు తప్పనిసరిగా హెల్మెట్ వినియోగించుకోవాలని సూచించారు. అలాగే క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని, వ్యక్తిగత రక్షణ తన బాధ్యతగా గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ ఆఫ్ ఏజంట్ ఎన్ వెంకటేశ్వర్‌రావు, ఏరియా రక్షణ అధికారి జీఎల్ ప్రసాద్, గ్రూప్ ఇంజనీర్ సుధీర్ధ బట్టాచార్య, గని మేనేజర్ ఎండి జాకీర్‌హుస్సేన్, రక్షణ అధికారి చంద్రశేఖర్‌రావు, డిప్యూటి పర్సనల్ ఆఫీసర్ గుండు రాజు, వెల్ఫేర్ ఆఫీసర్ ఎలిగేటి సందీప్, యూనియన్ నాయకులు గాజె సాంబయ్య, దోర్నాల తిరుపతి పాల్గొన్నారు.



## ఆలయ నిర్మాణంకు విరాళాల సేకరణ

*భూపాలపల్లి, జూలై15, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలోని శ్రీశ్రీశ్రీ భక్త మార్కండెయ దేవాలయం నిర్మాణం కోసం పద్మశాల కులస్తుల నుండి స్వచ్ఛందంగా ఆలయ కమిటి ఆద్వర్యంలో విరాళాలు సేకరించారు. ఆలయ నిర్మాణం కోసం శనివారం ఆర్‌కే సూపర్‌మార్కెట్ యాజమాని భోగ శ్రీదేవి ధన్వంతరావు రూ. 75, 116 విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు భాగవతం బిక్షపతి, తౌటం ప్రభాకర్, గోనే భాస్కర్, ఈగ రవికిరన్, కుసుమ క్రిష్ణమోహన్, పాశికంటి శ్రీనివాస్, షేరు కుమారస్వామి, అడ్డగట్ట శ్రీధర్, దాసరి సుదర్శన్, వంగరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 17న ఉచిత వైద్య శిభిరం

*భూపాలపల్లి, జూలై15, ప్రభాతవార్త*

భూపాలపల్లి పట్టణంలోని కేకేఎంఎస్ ప్రసాద్ ఆసుపత్రిలో ఈనెల 17న ఉచిత వైద్య శిభిరం నిర్వహించటం జరుగుతుందని ఆర్గనైజర్ కుసుమ శ్యాంప్రసాద్ శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని హెచ్‌పి పెట్రోల్ పంపు సమీపంలోని ఆసుపత్రిలో నిర్వహించే ఉచిత వైద్య శిభిరంలో భూపాలపల్లి పరిసర ప్రాంత ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ శిభిరంలో గుండె, ఎముకల, కీళ్లు, మోకాళ్లు, కంటి సంబందిత వ్యాదులకు పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వటం జరుగుతుందని, ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని వివరాలకు 7416005172, 7416006172లో సంప్రదించాలని కోరారు.

## నేడు ప్రజా చైతన్య సమావేశం

*భూపాలపల్లి, జూలై15, ప్రభాతవార్త*

ఆల్కహాలిక్ ఎనానిమస్ ప్రజా సమాచార సదస్సు ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉదయం 10గంటలకు నిర్వహించటం జరుగుతుందని నిర్వాహకులు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. మద్యపానం సమస్య ఉన్న వారు, త్రాగుడు వలన కుటుంబ జీవితం అస్తవ్యస్తం అయిన కుటుంబాలకు ఈ సదస్సులో అవగాహన కల్పించటం జరుగుతుందని, ఈ సమావేశంకు పలువురు వైద్య నిపుణులు, పోలీస్ శాఖ, ఆద్యాత్మిక గురువులు తదితరులు హాజరు అవుతున్నందున, ఆసక్తి కలిగిన వారు హాజరు కావాలని ఆల్కహాలిక్ ఎనానిమిక్ భూపాలపల్లి గ్రూప్ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

## ఎస్ఆర్ డిజిలో బోనాల ఉత్సవాల కార్యక్రమం

*భూపాలపల్లి, జూలై15, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలోని ఎస్ఆర్ డిజి పాఠశాలలో శనివారం బోనాల ఉత్సవాల కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు బోనాలు ఎత్తుకొని పోతరాజుల వేశదారణలో చిందులు వేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ దిడ్డి సంజయ్‌కుమార్ ఆఫాడ మాసంలో నిర్వహించే బోనాల ఉత్సవాల ప్రాధాన్యతను వివరించారు. తెలంగాణ సాంప్రదాయాలను విద్యార్థులకు వివరించటం కోసం ఈ కార్యక్రమంను నిర్వహించామన్నారు. బోనాల ఉత్సవంలో శాస్త్రీయత ఉందని, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జీపీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

*భూపాలపల్లిరూరల్, జూలై15, ప్రభాతవార్త*



గ్రామ పంచాయతి ఉద్యోగుల సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం వద్ద గత 10 రోజుల నుండి సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతి ఉద్యోగులకు బీజేపీ పట్టణ, మండల శాఖ అద్యక్షులు సామల మధుసూదన్‌రెడ్డి, ఇచ్చంతల విష్ణుల ఆద్వర్యంలో సంఫీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశానికి సిపాయి ఎంత అవసరమో గ్రామానికి సఫాయి కార్మికులు అంతే అవసరమని, గ్రామాల్లో వెలకట్టలేని సేవలు చేస్తున్న వారిని తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోకపోవటం పట్ల తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాలకు చెందిన వారి సమస్యలు పరిష్కరించని క్రమంలో సమ్మెలు, దీక్షలు చేయాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికైనా గ్రామ పంచాయతి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో బీజేపీ ఆద్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుమ్మెటి రాంరెడ్డి, బట్టు రవి, నాంపల్లి కుమార్, శివనాత్రి వేణు, గీస సంపత్, కోరే సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో అందుబాటులోకి జిల్లా గంధ్రాలయం

*భూపాలపల్లి, జూలై15, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో త్వరలో గ్రంధాలయం అందుబాటులోకి రానుందని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ ప్రకటించారు. పట్టణంలోని పైలట్ కాలనీలో సింగరేణి సహకారంతో నిర్మిస్తున్న భవన పనులను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, కలెక్టర్‌భవేశ్‌మిశ్రా, సింగరేణి జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు సహకారంతో జిల్లా నిరుద్యోగుల కోసం గ్రంధాలయ భవనంను తయారు చేయటం జరుగుతుందన్నారు. నిర్మాణ పనులు పూర్తి కాగానే అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుర్ర కుమారస్వామి, పెరుమాండ్ల తిరుపతి, కోల రాజమల్లు, దేవర ముత్తు, గమల్ల ప్రేమ్ , రక్షిత్ పాల్గొన్నారు.



## బిక్షాటన చేసిన భోజన కార్మికులు


*భూపాలపల్లి, జూలై15, ప్రభాతవార్త*



మద్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని, గౌరవ వేతనం అందజేయాలని డిమాండ్ చేస్తూ శనివారం భూపాలపల్లి పట్టణంలో కార్మికులు బిక్షాటన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మద్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాద్యక్షురాలు కొరిమి సుగుణ మాట్లాడుతూ ఏఐటియుసి ఆద్వర్యంలో చేపట్టిన సమ్మె ఆరవ రోజుకు చేరినప్పటికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించటం లేదని అన్నారు. ఇందుకు నిరసనగా శనివారం బిక్షాటన కార్యక్రమం చేపట్టినట్లు, తెలంగాణ ప్రభుత్వం బిల్లులను చెల్లించే వరకు సమ్మె కొనసాగుతుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సొతుకు ప్రవీణ్, రమేష్, నేరేళ్ల జోసప్, లావణ్య, అనిత, సుగుణ, భవాని, పద్మ, రాజేశ్వరి, లక్ష్మి, స్వరూప, రజనీ పాల్గొన్నారు.

## కోతులకు ఆహారం పంపిణీ

*భూపాలపల్లిరూరల్, జూలై15, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణ శివారులో ప్రేమ్స్ ఫౌండేషన్ ఆద్వర్యంలో శనివారం కోతులకు ఆహారం అందజేశారు. అటవీ ప్రాంతంలో ఉన్న కోతులకు అరటిపండ్లు, బ్రెడ్‌లను ఆహారంగా అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు నిమ్మల ధశరధ్, క్యాతం అనిల్‌కుమార్, సేనాపతి, సాంబయ్య పాల్గొన్నారు.

## గని పుట్టినరోజు వేడుకలు

*కోల్‌బెల్ట్, జూలై15, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గని ఏర్పడి 35 వసంతాలు పూర్తి చేసుకొని 36వ వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా శనివారం గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో అధికారులు, కార్మికులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జీఎం సేఫ్టీ సాంబయ్య, విజయ్‌కుమార్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ప్రసాద్, ఏజంట్ ఎన్‌వీరావు, మేనేజర్ వెంకట్రావు, సేఫ్టీ ఆఫీసర్ పాండే, యాసిన్, టీబీజీకేఎస్ ఫిట్ సెక్రటరి కొచ్చెర్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త

గత పదిరోజులుగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు నాయకులు సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, పంచాయతీ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అప్పిరెడ్డి, అశోక్‌లు అన్నారు. శనివారం రాష్ట్రకమిటీ పిలుపులో భాగంగా మహబూబాబాద్, కేసముద్రం, నెల్లికుదురు, గూడూరు మండలాల జెఏసి ఆధ్వర్యంలో సుమారు 400మంది కార్మికులతో ర్యాలీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేక నినాదాలు చేస్తూ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ క్యాంపు కార్యాలయానికి చేరుకొని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్మికులు గత పదిరోజులుగా సమ్మె చేస్తుంటే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం స్పందించ కుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శిం చారు. కరోనా కష్టకాలంలో గ్రామపంచాయతీ



కార్మికులు ప్రాణదాతలు అని పొగిడిన కేసీఆర్, మోడీలు ఇప్పుడు వారిపై సవతితల్లి ప్రేమను చూపిస్తున్నారన్నారు. వారికి కనీస వేతనంగా రూ.26వేలు ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని, పనిబారాన్ని తగ్గించాలన్నారు. అంతకు ముందు జరిగిన ర్యాలీకి బిజెపి రాష్ట్ర నాయకులు జాటోతు హుస్సెన్‌నాయక్, పార్టీ జిల్లా నాయకులు సంఘీబావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జయరాజ్, సుధాకర్, వీరన్న, వీరస్వామి, గోపి, మంగిలాల్ పాల్గొన్నారు.

**-పంచాయతీ ఉద్యోగుల సమ్మెకు మున్సిపల్ ఎంప్లాయిస్ మద్ధతు:**

గత కొన్నిరోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె శిబిరం వద్దకు శనివారం మున్సిపల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా నాయకులు సింగు రమేష్ వెళ్ళి మద్ధతు ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ వ్యవస్థ ప్రారంభమైన నాటి నుండి నేటి వరకు స్వల్ప వేతనాలతో గ్రామీణ ప్రాంతాలలో ప్రజల అవసరాలను తీరుస్తూ తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవలందిస్తున్న పంచాయతీ సిబ్బంది గత పదిరోజులుగా సమ్మెచేస్తున్నా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. తెలంగాణ పంచాయతీకి అవార్డులు రావడం వెనుక వారి కృషి ఉందన్నారు. వెంటనే వెంటనే వారి సమస్యలు పరిష్కరించి వారికి ఉద్యోగభద్రత కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎంప్లాయిస్ నాయకులు కడారి రామస్వామి, ధర్మారపు సుధాకర్, రత్నం అశోక్, మాస వీరన్న, గణేష్, సుమన్, కిషన్, సురేష్, మంగమ్మ, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## న్యాయ చైతన్య సదస్సు




మహబూబాబాద్ రూరల్, జూలై15, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ చట్టాలు, న్యాయాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి సురేష్ అన్నారు. శనివారం జిల్లా లీగలన సర్వీస్ అథారిటి ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ నాయిని వీరేందర్ అధ్యక్షతన న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటి లీగల్ హెయిర్ చీఫ్ డి.నాగేశ్వర్‌రావు, గవర్నమెంట్ ప్లీడరు కొంపెల్లి వెంకటయ్య, బార్ అసోసియేషన్ ప్రసిడెంట్ డి.వెంకటస్వామిలతో కలసి విద్యార్థులకు చట్టం, న్యాయవ్యవస్థ గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో సినియర్ లెక్చరర్ మధు, పెండ్లి అశోక్‌కుమార్, భోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్షయవ్యాధి సోకకుండా జాగ్రత్తలు పాటించాలి



గార్ల, జులై15 ప్రభాతవార్త:

క్షయ, టీబివ్యాధి సోకకుండా తగు జాగ్రత్తలు పాటించాలని మద్దివంచ సర్పంచ్ కుషిని బాబురావు, ఎస్‌టిఎస్ జయరాం సూచించారు. శనివారం మద్దివంచ గ్రామంలో సర్పంచ్ కుషిని బాబురావు ఆద్వర్యంలో గ్రామంలో క్షయవ్యాధిపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించి వైద్యులు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్‌టిఎస్ జయరాం, దాధాకృష్ణ,లు మాట్లాడుతు క్షయవ్యాధి నిర్ధారణ చేయడంతో పాటు ప్రభుత్వం మందులు అందజేస్తుందని, వైద్యులు సలహా, సూచనల మేరకు ఆహారం అలవాట్లు, మందులు క్రమం తప్పకుండా వాడాలని సూచించారు. క్షయవ్యాధితో పాటు పలు సీజనల్ వ్యాధులు సోకకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యాధిగ్రస్తులు సరియైన పౌష్టిక ఆహారం, వైద్యుల సలహామేరకు మందులు వాడుతు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సురేందర్, బిటిబిసిఎస్ రాము, ఏఎన్‌ఎంలు లలిత, దివ్యవాణి, ఆశాలు మంగతాయారు, సిఐటియు మండల నాయకులు మేదరమెట్ల గిరిప్రసాద్, గ్రామస్తులు, తదితరులున్నారు.

## విద్యార్థులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి



గార్ల, జులై15 ప్రభాతవార్త:

విద్యార్థుల పురోభివృద్ధిపై తల్లిదండ్రుల నిరంతరం పర్యవేక్షణ ఉండాలని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శీలంశెట్టి వెంకటేశ్వర్లు సూచించారు. శనివారం పాఠశాలలో ఆయన అద్యక్షతన విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో పిల్లల భవిష్యత్ ప్రణాళిక వారిపై తల్లిదండ్రుల నిరంతర పర్యవేక్షణ అనే అంశంపై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు పిల్లల చదువుతో పాటు నడవడి మంచి వాతావరణం అందించాలని, పలు మంచి విషయాలపై అవగాహన కల్పిస్తు పిల్లలతో స్నేహంగా ఉంటు చదువు పై తగు శ్రద్ధచూపుతు సలహా, సూచనలు చేయాలని సూచించారు. భవిష్యత్‌కు చక్కటి ప్రణాళిక నిర్మించి బంగారు బాటలో పయనించే విధంగా నిరంతరం పర్యవేక్షించాలని కోరారు. విద్యార్థులు చదవడం, రాయడం వాటి పురోభివృద్ధిపై వివరించడం జరిగింది. ఈకార్యక్రమంలో పాఠశాల పేరంట్ కమిటి చైర్మన్ కోలాకుమార్‌గౌడ్, ఉపాద్యాయులు చింతనిప్పు రమేష్, సంపత్‌చార్యులు, భాస్కర్, సరోజ, కవిత, శ్రీను, వై.రాము, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులున్నారు.

## ప్రీ స్కూల్ పిల్లల హాజరుశాతాన్ని పెంచాలి

మరిపెడ, జూలై15, ప్రభాతవార్త



అంగన్వాడీ కేంద్రాలలో ప్రీస్కూల్ ప్లిలల హాజరుశాతాన్ని పెంచాలని ఐసిడిఎస్ మరిపెడ సెక్టార్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి అన్నారు. శనివారం మున్సి పాలిటి పరిధిలోని బ్యాంకు కాలనీలో అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనికీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్కూల్ ఆవరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గర్భిణీలకు, బాలింతలకు, ప్రీస్కూల్ పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. టీచర్, హెల్పర్ తప్పనిసరిగా సమయపాలన పాటించాలన్నారు. పాఠశాలలకు వచ్చే పిల్లలను తమ సొంత పిల్లల్లా చూసుకోవాలని విదుల పట్ల నిర్లక్ష్యం వహించరాదన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కారంపూడి శ్రీమతి, లబ్ధిదారులు సౌజన్య, పార్వతి తదితరులు ఉన్నారు.

## ఉచిత నోట్‌పుస్తకాల పంపిణీ

కురవి, జూలై15, ప్రభాతవార్త



మండలకేంద్రంలోని మండలపరిషత్ ప్రాధమిక పాఠశాల, నరాదనవల్లిలో రాష్ట్రప్రభుత్వం పంపిణీ చేసిన ఉచిత నోట్‌వుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేసినట్లు ప్రధానోపాద్యాయులు ధరావత్ వెంకన్న తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు బలవర్ధకమైన ఆహారం అందుతుందని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు ప్రదీప్‌కుమార్, మాధవరావు, తాతారావు, అంజద్‌పాషా, అస్మత్‌పాషా, విజయ్, సంధ్యారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



కురవి, జూలై15, ప్రభాతవార్త

గత పదిరోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యల పరిష్కార సాధన కోసం సమ్మె చేస్తున్నారని వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేధిక కార్యదర్శి ఎస్‌డి ఖాజా డిమాండ్ చేశారు. శనివారం పంచాయతీ కార్మికుల సమ్మెశిభిరానికి చేరుకొని వారికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లిఖార్జు న్‌రావు, సీతారామయ్య, బత్తుల వెంకన్న, సారయ్య పాల్గొన్నారు.

## స్థానికంగా ఉండని వార్డెన్‌లపై చర్యలు తీసుకోవాలి



మహబూబాబాద్ రూరల్, జూలై15, ప్రభాతవార్త

జిల్లాలో వివిధ వసతిగృహాల్లో స్థానికంగా ఉండని వార్డెన్‌లపై చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పట్ల మధు, కేలోత్ సాయికుమార్‌లు డిమాండ్ చేశారు. శనివారం సంబందిత వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు అందజేశారు.జిల్లాలో వార్డెన్‌ల నిర్లక్ష్యం వల్ల విద్యార్థులపై పర్యవేక్షణ కరువైందన్నారు. చాలామంది వార్డెన్‌లు సమయపాలన పాటించకుండా రెండు,మూడు రోజులకు ఒకసారి వచ్చిపోతున్నారని ఆరోపించారు. జిల్లాలో కొంతమంది వార్డెన్‌లకు రెండు హాస్టళ్లను అప్పగిస్తూ శాఖ నిబందనలను అతిక్రమిస్తున్నారన్నారు. సమయపాలన పాటించని వార్డెన్‌లను తక్షణమే విదుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బానోత్ సింహాద్రి, నాయకులు ప్రవీణ్, నవీన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సొదరులు సద్వినియోగం చేసుకోవాలి



మరిపెడ, జూలై15, ప్రభాతవార్త

పేద ముస్లిం మైనార్టీలకు కుట్టుమిషన్‌ల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అర్హులందరు దీనిని సద్వినియోగం చేసుకోవాలని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ లతీఫ్ అన్నారు. శనివారం మసీదులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ముస్లింమైనార్టీలకు షాదీముబారక్ ద్వారా పెళ్లికి రూ.1లక్ష 116 అందజేస్తూ కుట్టుమిషన్‌లు కూడా అందజేస్తూ స్వయం ఉపాధి కల్పనకు సిఎం కేసీఆర్ కృషిచేయడం హర్షణీయం అన్నారు. ఈ నెల 20లోగా ఆదార్,కులం, ఆదాయం, పాస్‌ఫొటోలతో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జహంగీర్, యాకుబ్‌పాషా, షేక్ అబ్దుల్‌సత్తార్, వజిద్, ఖాజాపాషా, అహ్మద్, జాకీర్‌హుస్సెన్, యాకుబ్, ఇమామ్, గోరిమి, అక్తర్‌పాషా, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గోరింటాకు సంబరాలు

తొర్రూరు,జూలై 15,ప్రభాతవార్త

ధర్మశ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం డివిజన్ కేంద్రంలోని ట్రస్ట్ కార్యాలయంలో ఘనంగా గోరింటాకు సంబరాలు నిర్వహించారు. ఆషాడను పురస్కరించుకొని మహిళలు భక్తిశ్రద్ధలతో శ్రీ లక్ష్మీదేవి పూజను సాంప్రదాయ పద్ధతులతో జరుపుకున్నారు. కాలనీలో ఉన్న ముత్తైదువులకు పసుసు, కుంకుమ, గోరింటాకు ఇచ్చి వేడుక జరుపుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని పంటలు బాగా పండాలని ప్రత్యేక పూజలు జరిపారు. ఉత్సవంలో మహిళలతో పాటు చిన్నారులు పాల్గొని గోరింటాకు ప్రాధాన్యతను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు ధరావత్ విమల మాట్లాడుతూ ఆషాడమాసంలో మహిళలు గోరింటాకు పెట్టుకోవడం ఒక ఆచారంగా భావిస్తారన్నారు. సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగించడం ద్వారా ప్రేమ అభిమానాలు ఎంచుకోవచ్చని తెలిపారు. ట్రస్ట్ ప్రతినిధులు రజిని, ఝాన్సీ, లక్ష్మీ, మంజుల, విజయ, రజిత, మణెమ్మ, మాధవి, సవిత, నీలమ్మ, నాగమణి, విజయ పాల్గొన్నారు.



తొర్రూరు వార్త

## అనాధ పిల్లలకు ఆర్థిక సహాయం

నెల్లికుదురు, జూలై 15, ప్రభాతవార్త



మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో తల్లితండ్రులను కోల్పోయి అనాధలుగా మిగిలిన చిన్నారులు వర్షిత్, వర్షితలకు మండల కేంద్రం నెల్లికుదురుకు చెందిన నల్ల తరణికి ఇటీవల నూతనంగా ఉద్యోగం రావడంతో తన మొదటి జీతాన్ని అనాధ పిల్లలకు అందించి శనివారం ధానగుణాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో తరుణి తండ్రి కేశవులు, సహోదరుడు సంతోష్, బిఆర్ఎస్ నాయకులు దాసరి ప్రకాష్, స్థానిక వార్డు సభ్యులు మాదురి ప్రశాంత్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

తొర్రూరు రూరల్, జూలై15, ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ అన్నారు. శనివారం మండలంలోని అమ్మాపురంలో పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యార్థులకు మన ఊరు- మన బడి కార్యక్రమం పేరుతో అన్నిరకాల వసతులు కల్పిస్తుందన్నారు. ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలోని తల్లిదండ్రులందరు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఈ సమావేశంలో పాఠశాల చైర్మన్ సురేష్, ఉపాధ్యాయులు హరికృష్ణచారి, వెంకన్న, శ్రీనివాసచారి, రత్నశేఖర్, శ్రీనివాస్, రమేష్, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, ధనలక్ష్మి పాల్గొన్నారు.

## పదవ రోజుకు చేరిన పంచాయతీ కార్మికుల సమ్మె



అశ్వాపురం,జూలై15,ప్రభాతవార్త

తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె శనివారంకు పదవరోజుకు చేరింది. పంచాయతీ కార్మికుల సమస్యలపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యవైఖరి వీడి తక్షణమే పరిష్కరించాలని మండలంలోని 24పంచాయతీల కార్మికులు డిమాండ్ చేశారు. జీఓ ప్రకారం వేతనాలు చెల్లించాలని, ఇతర చట్టబద్ద హక్కులు, సౌకర్యాలు కల్పించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు సవరించాలని, కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని కోరుతూ సమస్యలతో కూడిన వినతిపత్రాలను స్థానిక ప్రజాప్రతినిధులకు అందజేశారు.

## కళాశాలలో గ్రంధాలయ వారోత్సవం

ఇనుగుర్తి, జూలై 15, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఈ నెల 10నుండి 15వరకు గ్రంధాలయ వారోత్సవాలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ విజయ లలిత తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...కళాశాలలో గ్రంధాలయ వారోత్సవాలలో వ్యాస రచన, ఉపన్యాస, చిత్రలేఖనం పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిధులకు స్థానిక పాఠశాల ఎచ్ఎం బత్తిని రాజేందర్, పిఈటి కొమ్ము రాజేందర్ విచ్చేసిన ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ శాలిని కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ రాష్ట్ర ప్రచార కమిటీ కో చైర్మన్‌గా పొంగులేటి

చంద్రుగొండ, జూలై 15 - ప్రభాతవార్త:

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో చైర్మన్‌గా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి నియమితులైన సందర్భంగా మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. ఎంపీపీ బానోత్ పార్వతి, వైస్ ఎంపీపీ నరుకుల సత్యనారాయణ, గానుగపాడు సహకార సంఘం అధ్యక్షుడు చెవుల చందర్‌రావు, పోకలగూడెం ఎంపీటీసీ గుగులోత్ మీనా, బెండాలపాడు ఎంపీటీసీ బొర్రా లలిత, దామరచర్ల ఎంపీటీసీ సంగొండి వెంకట కుమారి, పోకలగూడెం సర్పంచ్ నిరోషా, వెంకటయ్య తండా సర్పంచ్ గుగులోత్ బాలాజీ, మంగయ్య బంజర్ సర్పంచ్ గుగులోత్ సునీత, దామరచర్ల సర్పంచ్ లక్ష్మీపతి, తిప్పనపల్లి సర్పంచ్ ధరావత్ పార్వతి, గానుగపాడు సర్పంచ్ లలిత శివజ్యోతి, సీతాయిగూడెం సర్పంచ్ కేసరి శాంతమ్మ, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మాలోత్ భోజ్యా నాయక్, సారేపల్లి శేఖర్, గుగులోత్ బాబు, దారం గోవింద్‌రెడ్డి, కేసరి కిరణ్, కుమార్‌రెడ్డి, ఇంజం అప్పారావు, పొన్నెబోయిన బిక్షమయ్య, సాబీర్ హుస్సేన్, బానోత్ రాముడు, కేశవబోయిన నరసింహారావు, దరావత్ రామారావు, బొర్రా సురేష్; పులి సత్యనారాయణ, గుగులోత్ రాములు నాయక్, జీడిమళ్ల అనంతరెడ్డి, సంగొండి రాఘవులు, బానోత్ బాబులాల్, నెల్లూరు ప్రసాదరావు, నున్న వెంకటేశ్వరరావు, ద్రోణావలి చలపతిరావు, మచ్చ కుమార్, పసుపులేటి మంగయ్య, పసుపులేటి వెంకటేశ్వర్లు, గండారపు సీతయ్య, కనకం మహేష్, బన్నే నాగరాజు, గండారపు సీతయ్య, కనకం మహేష్, బన్నే నాగరాజు, కేసరి భద్రయ్య, చాపలమడుగు ప్రసాద్, ఆలకుంట్ల రామదాసు, నున్న కృష్ణయ్య, మండేపూడి వీరభద్రం, ఇస్లావత్ శంకర్, కాశీ విశ్వనాథం, బానోత్ కిషన్, నద్ది రవికుమార్, బోగి సైదయ్య, బోగినిబోయిన కోటిరెడ్డి, రామిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న పాయం

మణుగూరు రూరల్,జూలై 15 ప్రభాతవార్త:

తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్‌గా పొంగులేటి శ్రీనివాసరెడ్డిని నియమిస్తూ.. కాంగ్రెస్ హైకమాండ్ ఉత్తర్వులు జారీ చేయడంతో శనివారం పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు క్యాంప్ కార్యాలయంలో పాయం ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చి..కేక్ కట్ చేసి టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఉమ్మడి ఖమ్మం జిల్లా ముద్దు బిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనన్న మరెన్నో ఉన్నత పదవులు స్వీకరించాలని, ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిరావు, పువ్వకాయల శంకర్, పిరినాకి నవీన్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మేర సంఘం మండల కమిటీ ఎన్నిక

ఇనుగుర్తి, జూలై 15, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర మేరసంఘం ఆదేశాలనుసారం మండల కేంద్రంలో శనివారం మేరసంఘం ఎన్నికను చేపట్టినట్లు జిల్లా మేరసంఘం ఎన్నికల ఇంచార్జీ, జిల్లా అడహాక్ కమిటీ కన్వీనర్ సోమా కోటేశ్వర్‌రావు, ఎన్నికల పరిశీలకులు వెన్ను ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....కులస్తులకు సబ్సిడీ రుణాలు అందచేయాలని డిమాండ్ చేశారు. సంఘం మండల అధ్యక్షులుగా రామగిరి యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా రామగిరి సమ్మయ్య, కోశాధికారిగా సంగా కుమారస్వామి, ఉపాధ్యక్షులుగా మరాటి చందర్, సంగా యాదగిరి, రామగిరి సతీష్, సంగ శ్రీరంగం, నిర్వాహాక కార్యదర్శులుగా మరాటి ప్రభాకర్, రామగిరి వంశీ, సంగా పవన్ కుమార్, రామగిరి విఘ్నేష్, మరాటి రాజులకు ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు తెలిపారు.



## డైవర్షన్ రోడ్డుతో తప్పని తిప్పలు

# పట్టించుకోని అధికారులు..!


డైవర్షన్ రోడ్డుపై దిగబడుతున్న వాహనాలు



గూడూరు, జూలై 15, ప్రభాతవార్త

మండలంలోని భూపతిపేట సమీపంలో గుంజేడు రహదారిపై నూతనంగా స్లాబ్ కల్వర్టు నిర్మిస్తున్న చోట వేసిన డైవెర్షన్ రోడ్డు వల్ల వాహనదారులకు ఇంకా తిప్పలు తప్పడం లేదు. ఈ మార్గంలో ప్రతినిత్యం తిరిగే వాహనాల సామర్థ్యానికి తగినట్టుగా డైవర్షన్ రోడ్డు ఏర్పాటు చేయకపోవడం వల్ల వర్షం వచ్చినప్పుడల్లా వాహనాలు దిగబడుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. వర్షం పడితే ఇలాంటి ఇబ్బందులు ఉంటాయని తెలిసి కూడా డైవెర్షన్ రోడ్డు ఏర్పాటు విశయంలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందంటున్నారు. మండలంలోని భూపతిపేట-కొత్తగూడ ఆర్అండ్‌బి రోడ్డుపై కొత్తపల్లి సమీపంలో ఉన్న కాలువ మీద గతంలో ఉన్న కాజ్‌వేను తొలిగించి నూతనంగా బాక్స్ కల్వర్టు నిర్మాణం చేపట్టారు. ఇందుకు గాను ఈ మార్గంలో వెళ్లే వాహనాలకు ఇబ్బంది కలగకుండా పక్కనుండి డైవర్షన్ రోడ్డు (మట్టిరోడ్డు) వేసారు. అయితే నాణ్యమైన మొరం ఉపయోగించకుండా ఏర్పాటు చేసిన ఈ డైవర్షన్ రోడ్డుపై వర్షం పడినపుడు వాహనాలు దిగబడుతుండడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాహన దారులు ఆరోపిస్తున్నారు. ఈ డైవర్షన్ రోడ్డును పటిష్టం చేయాలని భూపతిపేట, వెంగంపేట, చిన్నఎల్లాపురం ప్రాంత వాసులు కూడా అధికారులను కోరినప్పటికీ వారి నుండి స్పందన రావడంలేదని ఆరోపించిన నేపథ్యంలో గత నెల 25న 'డైవర్షన్ రోడ్డుపై దిగబడుతున్న వాహనాలు' అన్న శీర్షికన 'వార్త'లో కథనం కూడా ప్రచురితమైంది. అయినప్పటికీ పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళిలాగనే ఉండిపోయిందని ఆయా గ్రామాల వాసులు చెబుతున్నారు. మళ్లీ రెండు రోజులుగా అడపాదడపా కురుస్తున్న వర్షానికి శనివారం ఈ మార్గంలో వెళ్లే కొత్తగూడ ఆర్టీసి బస్సు డైవర్షన్ రోడ్డుపై దగబడింది. దీంతో జెసిబిని ఉపయోగించి బస్సును బయటకు తీయాల్సి వచ్చింది. ప్రతి శుక్రవారం పెద్దెత్తున జరిగే గుంజేడు జాతరకు ఈమార్గంలోనే భక్తులు వాహనాల్లో వెళుతుంటారు. అదేవిధంగా కొత్తగూడ, గంగారం మండలాలకు చెందిన వారు మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి వెళ్లడానికి కూడా ఇదే రోడ్డు ద్వారా వాహనాల్లో వెళతారు. ఇంత రద్దీగా ఉండే ఈ రోడ్డుపై స్లాబ్ కల్వర్టు నిర్మిస్తున్న పరిస్థితుల్లో డైవెర్షన్ రోడ్డు పక్కాగా ఏర్పాటు చేయాలన్న విశయాన్ని పట్టింపులేని విధంగా వదిలేయడం భాధాకరమని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్గంలో ప్రయాణించే వారు డైవర్షన్ రోడ్డు ఇబ్బందిని తప్పించుకోవాలంటే నాజీతండా క్రాస్‌రోడ్డు మీదుగా చుట్టు తిరిగి వేపచెట్టుతండా సమీపంలో జాతీయ రహదారిపైకి రావాల్సి ఉంటుంది. ఇప్పటికైనా ఆర్అండ్‌బి అధికారులు స్పందించి ఈ వర్షాకాలంలో డైవర్షన్ రోడ్డు వల్ల ఇబ్బందులు రాకుండా అవసరమైన రీతిలో దానిని నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని మండల వాసులు కోరుతున్నారు.

వాహనాలు నాజీతండా మీదుగానే మళ్లించాలి: ఎస్ఐ రాణాప్రతాప్

భూపతిపేట సమీపంలోని కొత్తగూడ ఆర్అండ్‌బి రోడ్డుపై కల్వర్టు నిర్మాణం జరుగుతున్నందున కొత్తగూడ నుండి గూడూరుకు, గూడూరు నుండి కొత్తగూడకు వెళ్లే వాహనదారులు తమ వాహనాలను నాజీ తండా మీదుగా మళ్లించాలని గూడూరు ఎస్ఐ రాణాప్రతాప్ కోరారు. కల్వర్టు వద్ద ఉన్న డైవర్షన్ రోడ్డుపై వాహనాలు దిగబడుతున్నందున వాహనదారులు గమనించి ఇబ్బందులు పడకుండా వేరే దారి గుండా ప్రయాణించాలని ఆయన కోరారు. ప్రయాణీకులు, వాహనదారులు సహకరించాలని ఎస్ఐ కోరారు.




## రేవంత్‌రెడ్డిని కలిసిన రమేష్‌నాయక్

గూడూరు, జూలై 15, ప్రభాతవార్త



టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని కాంగ్రెస్‌పార్టీ గూడూరు మండలశాఖ నూతన అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్ శనివారం మర్యాద పూర్వకంగా కలిసి మాట్లాడారు. తనకు మండలపార్టీ భాధ్యతలను అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ రేవంత్‌రెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి కూడా రమేష్‌నాయక్‌ను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని కోరారు.

బలరాంనాయక్‌కు పరామర్శ

హైదరాబాద్‌లోని మా ఇఎన్‌టి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ కేంద్రమంత్రి బలరాంనాయక్‌ను కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు పలువురు కలిసి పరామర్శించారు. ఈమేరకు శనివారం హైదరాబాద్ తరలివెళ్లిన వీరు బలరాంనాయక్ ఆరోగ్య పరిస్థితిని అడిడి తెలుసుకున్నారు. ఆయనను కలిసిన వారిలో మాజీ మండల అధ్యక్షుడు కత్తి స్వామి, పిఎసిఎస్ వైస్‌చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, యాకుబ్‌పాషా, బుడిగె సతీష్, ఉప్పలయ్య తదితరులు ఉన్నారు.

## ఎస్ఐని కలిసిన బిజెపి నాయకులు



గంగారం, జూలై 15, ప్రభాతవార్త

గంగారం ఎస్ఐగా నూతనంగా భాధ్యతలు చేపట్టిన దిలీప్‌ను మండలానికి చెందిన బిజెపి నాయకులు శనివారం మర్యాద పుర్వకంగా కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయనకు బొకేలు అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్ఐని కలిసిన వారిలో బిజెపి మండల అధ్కక్షుడు జనగం వెంకన్న, మాజీ అధ్యక్షుడు పూజరి రవి, బిజెవైఎం అధ్యక్షుడు కొందరి సంతోష్, కార్యదర్శి ఈక నరేష్, నాయకులు మోకాళ్ల సమ్మయ్య, ఈసం బాబురావులు ఉన్నారు.

## ఎఎస్ఐకి ఉత్తమ సేవా పతకం

కేసముద్రం, జూలై 15, ప్రభాతవార్త



కేసముద్రం పోలీస్‌స్టేషన్‌లో ఎఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఎం కృష్ణమూర్తి రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ సేవా పతకానికి ఎంపికయ్యారు. గతంలో కూడా ఉత్కృష్ట అవార్డు అందుకున్న కృష్ణమూర్తి తాజాగా రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ సేవా పతకానికి ఎంపిక కావడం పట్ల ఎస్ఐ తిరుపతి, సిబ్బంది హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ అవార్డులు, మెడల్స తన ఉద్యోగ భాధ్యతను మరింత పెంచుతున్నాయని అన్నారు.

## జయముఖిలో విద్యార్థుల ఘనంగా వీడ్కోలు

చెన్నారావుపేట, జులై 15, ప్రభాతవార్త

స్థానిక ముగ్దుంపురంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు శనివారం ఘనంగా వీడ్కోల కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు బీఫార్మసి ఫైనల్‌ఇయార్ చుదువుతున్న విద్యార్థులు వీడ్కోల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం శంకర్‌రెడ్డి మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల పాటు భవిష్యత్తులో అన్ని రంగాల్లో రాణించాలన్నారు. చదువులతో పాటే క్రమశిక్షణ ఓర్పు పట్టుదల ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వాసుదేవమూర్తి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు పేస్కేల్ వర్తిం చేయాలి



నల్లబెల్లి, జులై 15, ప్రభాతవార్త

సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులకు పేస్కేల్‌తో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో 25వ విద్యా, వైజ్ఞానిక సభలను రజితోత్సవాలను విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మండల విద్యావనరుల కేంద్రంలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు, మెసేంజర్లు చాలా సంవత్సరాల కాలం నుంచి వెట్టి చాకిరి పని చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. భారత రాజ్యాంగం కల్పించిన పనికి తగ్గ వేతనం ఇవ్వకుండా పాలకులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పనికి తగ్గ వేతనాన్ని అందించి వారికి ఉద్యోగ భద్రతతో పాటు పే స్కేల్ వర్తింప చేయాలని లేని పక్షంలో డీటీఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు తూముల రఘువీర్, జిల్లా కౌన్సిలర్ కందుల గోవర్ధన్, మండల ఉపాధ్యక్షురాలు రాజేశ్వరి, ఎంఆర్‌సి సిబ్బంది, రాజేశ్వరి, విజయ్, ఆనంద్, వెంకన్న, సంధ్య, రవి, రాంబాబు, బిక్షపతి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాసర త్రిబుల్‌ఐటీలో సీటు సాధించిన సాత్విక

నర్సంపేట, జులై 15, ప్రభాతవార్త



మండలంలోని కమ్మపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత ఏడాది పదో తరగతి చదివి గోపు సాత్విక 9.7 జీపీఏ సాధించి బాసరలోని త్రిబుల్ ఐటీలో సీటు సాధించారు. శనివారం ఉపాధ్యాయులు అభినందంచిన సందర్భంగా అభినందించారు. నిరుపేద కుటుంబానికి చెందిన సాత్వికకు హెచ్‌ఎం జీ.శ్రీనివాస్ ఉపాధ్యాయులు రూ.10వేలు ఆర్థిక సాయం చేశారు. ఉపాధ్యాయులు కే.మనోహర్, సారంగపాణి, మురళీధర్, దార గణేష్, వాణి, జ్యోతి, అరుణ, జగన్మోహన్, వెంకన్న పాల్గొన్నారు.

## ఉప్పరపల్లి విద్యార్థి బాసర త్రిపుల్ ఐటికి ఎంపిక

నర్సంపేట, జులై 15, ప్రభాతవార్త



మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి బాసర త్రిపుల్‌ఐటికి ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం ఉమారాణి తెలిపారు. పాఠశాలకు చెందిన కాసాని గణేష్ అనే విద్యార్థి పదో తరగతి వార్షిక పరీక్షల్లో మెరుగైన జీపీఏ సాధించారన్నారు. ఇటీవలే బాసరలోని త్రిపుల్ ఐటిలో ఎంపిక జాబితాలో చోటు సంపాదించారన్నారు. ఈ మేరకు త్రిపుల్ ఐటికి ఎంపికైన విద్యార్థిని పాఠశాలలో శనివారం అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే విద్యార్థి పోటీపడుతూ ఉత్తమ ప్రతిభను సాధించారన్నారు. గతంలో సైతం తమ పాఠశాల విద్యార్థులు త్రిపుల్‌ఐటికి ఎంపిక కావడం జరిగిందన్నారు. ఇందుకు ఉపాధ్యాయుల ప్రోత్సహం, విద్యార్థుల పట్టుదల కృషి ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ అర్మీ జవాన్, చింతకింది శవకృష్ణ, ఉపాధ్యాయురాలు వేముల మమతలు విద్యార్థికి ప్రోత్సాహక నగదు బహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణారావు, సంతోష్‌కుమార్, బాలాజీరావు, ఉదయ్‌కుమార్, మాధవి, మమత, రవికుమార్, మురళి తదితరులు ఉన్నారు.

## ఎంపిపిని పార్టీ నుండి బహిష్కరించాలి

చెన్నారావుపేట, జులై 15, ప్రభాతవార్త

చెన్నారావుపేట ఎంపిపి బాదావత్ విజేందర్, మండల నాయకుడు తొగరు చెన్నారెడ్డిలను పార్టీ నుండి బహిష్కరించాలంటూ రైతు సమస్వయ సమితి మండల కన్వీనర్ బుర్రి తిరుపతి పేర్కొన్నారు. నర్సంపేట క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి సమక్షంలో ఎంపిపి, వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డిపై గొడవ ఘటనపై చెన్నారావుపేటలో ఆ పార్టీ శ్రేణులు శనివారం అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంత కాలంగా వీరిరువురు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకే తాము ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సంబంధిత చర్యల్లో భాగంగా జిల్లా అదిష్టానం తక్షణమే వీరిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, జడ్పి కోఆప్షన్ సభ్యులు, ఎండి.రఫి, మాజీ మండల పార్టీ అద్యక్షులు బాల్నె వెంకన్న, మాజీ జడ్పిటిసి, మాజీ ఎంపిపి జున్నుతుల రాంరెడ్డి, జక్క అశోక్‌తో పాటు సీనియర్ నాయకులు వివిధ గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఓటరు జాబితా రూపొందించాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్



**మహబూబాబాద్, జూలై15, ప్రభాతవార్త**

రాష్ట్రంలో పకడ్బందీగా ఓటరు జాబితా రూపొందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. శనివారం హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ వివరిస్తూ రెండవ విడత ఓటరు జాబితా సవరణలో భాగంగా డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల ముందు వచ్చిన ప్రతి ధరఖాస్తు స్క్రూట్ని పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఓటరు జాబితా నుండి తొలగించిన ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలన చేపట్టాలని ఆదేశించామన్నారు. ఓటరు జాబితా నుండి తొలగించిన ఓటర్ల వివరాలకు గల కారణాలను విశ్లేషిస్తున్నామన్నారు. నియోజకవర్గాల వారిగా వాహనాలు ఏర్పాటు చేసి ప్రతిగ్రామం, ఆవాసాల వారిగా పర్యటించి ఈవిఎం, వివిప్యాట్ యంత్రాల వినియోగంపై అవగాహన కల్పించే ప్రక్రియ సెప్టెంబర్‌నాటికి పూర్తిచేస్తామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మాట్లాడుతూ.. జిల్లాలో పోలింగ్ కేంద్రాల వద్ద భారత ఎన్నికల సంఘం నిర్ధేశాల మేరకు ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన అన్ని మౌళిక వసతులు ఉండాలని, ఇతర సదుపాయాలు ఉండే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ఓటర్లకు అనుకూలంగా పోలింగ్ కేంద్రం ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి నియోజకవర్గ పరిధిలో ఈవిఎం, వివిప్యాట్‌ల వినియోగంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవోలు కొమురయ్య, రమేష్, తహాశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# పగలు లీగల్ రాత్రులు ఇల్లీగల్

## మంగపేట మండలంలో ఇసుక ర్యాంపుల పరిస్థితి

## అక్రమాలకు అడ్డాలుగా ఇసుక ర్యాంపులు

## పర్మీషన్ ఒక చోట త్రవ్వకాలు మరో చోట

## చూడటానికి వెళ్ళితే దాడులు చేస్తున్నారు

## ఇసుకా సూరులకే అధికారులు వారికే వత్తాసు

## గోదావరిని తోడేస్తున్న ఇసుక మాఫియా

**మంగపేట జూలై14, ప్రభాతవార్త**

మంగపేట మండలంలోని ఇసుక ర్యాంపుల నిర్వాహకుల ఆగడాలకు హద్దు అదుపు లేకుండా పోతుంది. గోదావరి తమదే అన్నట్లుగా ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారు. అన్ని ఇసుక ర్యాంపుల్లో అదే పరిస్థితి ఇక్కడ పగలు లీగల్ రాత్రి వేళల్లో ఇల్లీగల్ దంధా నిర్వహిస్తున్నారు. పర్మీషన్ ఒక చోట ఇసుకను తీసేది మరో చోట సంబందిత అధికారులు మాముళ్ళు తీసుకుని అక్కడ ఏమి జరిగినా తమకు సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇది అక్రమని ఎవరైనా వెళ్ళితే అక్కడ ఉన్న సిబ్బందితో దాడులకు దిగుతున్నారు. గోదావరి వైపు వెల్లాలంటేనే మండల ప్రజలు బయపడుతున్నారు. మంగపేట మండలంలో ఉన్న అన్ని ఇసుక ర్యాంపుల్లో ఇదే పరిస్థితి నెలకొంది. మంగపేట మండలంలో నాలుగు సొసైటీలకు ఇసుక ర్యాంపులకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది అయితే మండలంలోని అఖినేపల్లి మల్లారం, చుంచుపల్లి4,5, గంపోనిగూడెం(పొద్మూరు) వీటికి అనుమతులు రావడంతో అధికారులు సర్వే చేసి వాటికి సంబందించిన గోదావరిలో ఒక ప్రదేశానికి బౌండరీలు ఏర్పాటు చేశారు. అయితే ఇసుక కాట్రాక్టర్లు ఎక్కడ ఇసుక తీస్తున్నారు. వారు తీసేది సక్రమమా లేక అక్రమమా అనేది అధికారులు పట్టించుకోక పోవడంతో ఇసుక మాఫియా ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నారు. గోదావరిలో ఎక్కడ ఎక్కువ ఇసుక ఉంటే అక్కడే తోడేస్తున్నారు. సొసైటీల్లో నడిచే ఇసుక క్వారీల్లో సంబందిత సభ్యులు, మనుషులతో లోడింగ్ చేయాలి ఇది కేవలం పగలు మాత్రమే కొన్ని క్వారీల్లో జరుతుగుతుంది. చీకటి పడగానే వారి ప్రభావం చూపిస్తున్నారు. పెద్ద పెద్ద మెషనరీలతో టిప్పర్ల సహాయంతో గోదావరి నుండి బయటకు వంలాధి ఇసుక లారీలను తరలిస్తున్నారు. అసలు వేబిల్లులు సక్రమంగా ఉన్నాయా అంటే అదీ కూడా కొన్ని నఖిలీ వేబిల్లులతో తరలిస్తున్నారు. ఇసుక అంటేనే అదో పెద్ద దంధా. బడా కాంట్రాక్టర్ల కనుసన్నల్లోనే ఇసుక ర్యాంపుల నిర్వాహణ ఉంటుంది. ఏఅధికారి తనిఖీలకు వచ్చినా వారికి వెంటనే పైస్థాయి నుండి ఫోన్‌లు వస్తాయి వారు అక్కడి నుండి వెళ్ళాల్సిందే కనీసం ఇసుక ర్యాంపుల్లోకి వెళ్ళి తనిఖీలు, చూసే పరిస్థితి కూడా ఉండదు. ఎవరైనా గ్రామస్తులు ఇసుక ర్యాంపుల్లో అంతా అక్రమాలు జరుగుతున్నాయని వెళ్ళితే మార్గం మధ్యలోనే వారిపై దాడులు జరుగుతున్నాయి. ఈఅక్రమ దంధాను అడ్డుకునే సహాసం చేసే అధికారులు కనిపించరు. గతంలో కూడా ఇసుక ర్యాంపుల్లో అక్రమాలు జరుగుతున్నాయని తెలుసుకుని వెళ్ళితే కొందరు విలేకరులపై దాడులు జరిగిన సందర్బాలు ఉన్నాయి. ఇదే విధంగా అనేక అక్రమాలు జరుగుతున్నా అధికారులు ఎందుకు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తురో అందరికీ తెలియని కాదు. ప్రతీ ఒక్కరినీ ర్యాంపు నిర్వాహకులు మేనేజ్ చేస్తున్నారు. వినక పోతే దాడులు చేస్తున్నారు. దీనితో బయపడి మండల ప్రజలు మట్లాడకుండా ఉంటున్నారు. ఎవరైనా అధికారులకు పిర్యాదు చేస్తే వారి వెంటనే ఇసుక కాంట్రాక్టర్‌లకు సమాచారం ఇస్తున్నారు. సంబందిత అధికారులు ఇసుక కాంట్రాక్ట్‌లకు అండగా ఉండటంతో వారి ఇష్టాను సారంగా ఇసుక ర్యాంపులు నడుస్తున్నాయి. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి గోదావరిలో ఇసుకను తీస్తున్న ర్యాంపులు సక్రమమా అక్రమమా అని తేల్చాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# కాంగ్రెస్‌పార్టీకి రాజకీయ సమాధి తప్పదు

## మూడుగంటల రేవంతా మూడుపంటల కేసీఆర్ కావాలా.. ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య



**స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 15 ప్రభాతవార్త :**

కాంగ్రెస్ హయాంలో కొనుగోలు కేంద్రాలు లేవు, కల్లాలు లేవని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య విమర్శించారు. శనివారం డివిజన్‌కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కరెంటుకోతలతో రైతులు అరిగోస పడ్డారని అన్నారు. కరెంటు రెండుషిఫ్‌టలు ఇస్తే రాత్రిపూట రైతులు పొలాల వద్దకు వెళ్లి పాములు, పురుగులు కుట్టడం వల్ల ప్రాణాలు కోల్పోయిన పరిస్థితి ఉండేదని పేర్కొన్నారు. నేడు రైతులకు 24గంటల ఉచిత కరెంటు ఇస్తూ నాణ్యమైన విత్తనాలు అందిసునతన్న రైతుబాంధవ్యుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. కరెంటు వస్తలేదు అనే వారు కరెంటు తీగను ముట్టుకుంటే తెలుస్తుంది కరెంటు వచ్చేది రానిదని ఎద్దేవా చేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్‌పార్టీకి రాజకీయ సమాధి తప్పదని అన్నారు. రైతులకు మూడు గంటల కరెంటు చాలన్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బేషరతుగా తన మాటలను వెనక్కి తీసుకుని రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్, కేటీఆర్ ఆదేశాల మేరకు మూడుగంటల కరెంటు చాలన్న రేవంత్‌రెడ్డి కావాలా మూడు పంటలకు కరెంటు నిచ్చే కేసీఆర్ కావాలా అనే నినాదంతో రైతువేదికల వద్దనుంచి మొదలుకొని రానున్న నాలుగు నెలలు ఊరూరా ప్రతీ రైతుకు తెలిసేవిధంగా ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. వీలైతే వాల్‌రైటింగ్ చేయడం జరుగుతుందన్నారు. ప్రతీ గ్రామంలోని రైతు కోఆర్డినేటర్లు దీనిని ఒక యజ్ఞం వలె ముందుకు తీసుకపోవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, రడపాక సుదర్శన్, క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి ఆకుల కుమార్, సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్, సోమిరెడ్డి, వార్డుసభ్యులు కొలిపాక వేణు, శోభన్‌బాబు, జిల్లానాయకులు పోలెపల్లి రంజిత్‌రెడ్డి, తోటసత్యం పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ పెండింగ్ కేసులను పరిష్కరించాలి

## ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




**ములుగు, జూలై 15, ప్రభాతవార్త :**

ఎస్సీ ఎస్టీ పెండింగ్ కేసులను వెంటనే పరిష్కరించాలని నూతనంగా విధుల్లో చేరిన కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. కలెక్టరేట్‌లో కమిటీ సభ్యులు, పోలీస్ అధికారులతో కలిసి సమీక్షా సమావేశం ఏరా ్పటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేరాలకు పాల్పడిన వారు ఎట్టి పరిస్థితిలోను కేసుల నుండి తప్పించుకోకుండా వారికి చట్టం పరిధిలో తగిత శిక్షపడేలా చూడాలన్నారు. జిల్లాలో అండర్ ఇన్విస్టిగేషన్ కింద 11 కేసులు ఉన్నాయని. పెండింగ్ ట్రయల్ కేసులు కింద 66 కేసులు ఉన్నాయని అన్నారు. మళ్లీ నిర్వహించే సమావేశంలో కేసుల పురోగతి ఉండాలన్నారు. మూఢ నమ్మకాలను నిర్మూలించాలని, అట్రాసిటీ కేసులో నిబంధనల మేరకు పరిహారం సకాలంలో అందించాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఎస్పీలు సంకీర్తన్, రవీందర్, ఇంచార్జి ఎస్సీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, తుల రవి, నక్క బిక్షపతి, జన్ను రవి, చుంచు రవి, రాసమల్ల సుకుమార్, మహేష్ నాయక్, తహాసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# బ్రాండ్ అంబాసిడర్లతో ఓటుహక్కు నమోదు కొరకు విస్తృత ప్రచారం

**మహబూబాబాద్, జూలై15, ప్రభాతవార్త**



ఓటుహక్కు నమోదు కొరకు అవగాహన కార్యక్రమాలు అవసరమని అందుకు బ్రాండ్ అంబాసిడర్లతో విస్తృత ప్రచారం చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడుతూ.. జిల్లాకు సంబందించిన వివిధ రంగాలలో నిష్ణాతులైనవారిని బ్రాండ్ అంబాసిడర్లుగా ఎంపిక చేసి ప్రచార కార్యక్రమంలోపాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. కళాశాలలో ఓటుహక్కుపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అవసరమైన ర్యాలీలు నిర్వహించాలని అత్యధిక ఓటరు నమోదుకు కృషిచేయాలన్నారు. మహిళలు, వికలాంగులు, ట్రాన్స్‌జెండర్లు ప్రతి ఒక్కరికి ఓటుహక్కు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. రిటర్నింగ్ అధికారులు కూడా పర్యవేక్షణ చేపట్టాలని సహాయ రిటర్నింగ్ అధికారులకు సూచనలు ఇస్తూ ఓటుహక్కు నమోదుకు కృషిచేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు కొమురయ్య, రమేష్, జిల్లా నోడల్ అధికారి సూర్యనారాయణ, ఎన్నికల విభాగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైస్‌మిల్లులను తనిఖీ చేసిన కలెక్టర్..

**జఫర్‌గడ్, జూలై 15 ప్రభాతవార్త :**

జఫర్‌గడ్ మండలంలోని వేంకటేశ్వర రైస్‌మిల్, శ్రీలక్ష్మీ నరసింహా రైస్ మిల్లు ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఈసందర్భంగా రైస్‌మిల్లులోని ధాన్యం స్టాక్ రిజిష్టర్ ఖరీఫ్ 2022-23, రబీ 2022-23కి సంబంధించి దిగుమతి అయిన ప్యాడి వివరాలు పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రైస్‌మిల్లులకు కేటాయించిన ధాన్యం రైస్‌మిల్లులు సీఎంఆర్ రబీ, ఖరీఫ్ సీజన్‌లో ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా వారికి పెట్టాల్సిన బియ్యాన్ని వెంటనే పెట్టాలని నిర్లక్ష్యం చేయవద్దని లేని యెడల సంబంధిత రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా వారికి కేటాయించిన లక్ష్యాలను పూరినత చేయాలని, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఈ తనిఖీల్లో ఆయన వెంట డీఎం సివిల్‌సప్లయ్ జనగామ సంధ్యారాణి, పౌరసఫరాల శాఖ డీటీ శ్రీనివాస్, తహాసీల్దార్ డి.స్వప్న, అనిల్‌కుమార్, బెల్దివెంకన్న, సతీష్, రైస్‌మిల్ అధ్యక్ష, కార్యదర్శులు తదితరుల పాల్గొన్నారు.

